
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 31, జనవరి 2025 16 పేజీలు



## ప్రాజెక్టులు, స్థానిక పనులకు ఇసుకను అందుబాటులో ఉండేలా చూడాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి


నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 30

ప్రాజెక్టులు, స్థానిక పనులకు ఇసుకను అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్

2వ పేజీలో...

# అమల్లోకి.. ఎన్నికల కోడ్





### ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల సంఘం

- ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్
- ఫిబ్రవరి 27 న పోలింగ్
- మార్చి 3న కౌంటింగ్
- ప్రారంభోత్సవాలకు బ్రేక్
- పెరిగిన ఓటర్లు
- ఇక ప్రచారంపై ఫోకస్

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో గురువారం ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అధికారులు ప్రవర్తన నియమావళి పై రెవెన్యూ ఇతర శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి కలెక్టర్లు సూచనలు చేశారు. పకడ్బందీగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు ఆదేశించారు.

సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అధికారులు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై ఫోకస్పెట్టారు. పోస్టర్లను, వివిధ పార్టీల ఫ్లెక్సీలను, హోర్డింగ్లను తొలగిస్తున్నారు. విగ్రహాలకు ముసుగులను తొడుగుతున్నారు. వివిధ పార్టీల స్మారక స్తూపాలకు సైతం ముసుగులు వేస్తున్నారు. ఎన్నికలు నిర్వహించి ఫలితాలు ప్రకటించేంతవరకు ఎన్నికల కోడ్ అమల్లో

2లో..

- నిలిచిపోనున్న 1962 పశు సంచార వాహన సేవలు
- నాలుగు నెలలుగా వేతనాలు అందక 1962 సిబ్బంది ఇబ్బందులు
- దినదిన గండంగా కుటుంబ పోషణ
- 1962 సిబ్బందిపై కరుణ చూపని ప్రజా ప్రభుత్వం

## సమ్మెకు సిద్ధమైన.. 1962 సిబ్బంది

**చింతపల్లి, ప్రభాతవార్త:**

జీవీకే ఈఎంఆర్ఐ సంస్థ ఆధ్వర్యంలో అత్యవసర వైద్య సేవలకు ప్రభుత్వం 108,గర్భిణిలు, బాలింతలకు 102లతో పాటు పశువైద్య సేవలకు కూడా 1962తో సంచార పశువైద్య సేవల అంబులెన్స్ ను ఏర్పాటు చేసి సేవలు అందిస్తోంది.పశువులు,గొర్రెలు,మేకలవంటి మూగజీవాలకు సేవలు అందిస్తున్న 1962 అంబులెన్స్ వైద్యుడు,ఇతర సహాయ సిబ్బందికి వేతనాలు రాకపోవడంతో వారి కుటుంబాలు ఆర్థిక కష్టాల్లో కూరుకుపోతున్నాయి.




2లో..



## తేలిన రైతుబంధు రంగు

### లెక్కల తేల్చిన వ్యవసాయ, రెవెన్యూ శాఖలు విస్తుపోయే నిజాలు

**భువనగిరి, ప్రభాతవార్త :**

సాగుకు యోగ్యం లేని భూములకు రైతు భరోసా నిధులను చెల్లించకుండా కట్టడి చేయడంలో ప్రభుత్వం చేసిన సర్వేలో అనేక నిజాలు నిగ్గు తేలాయి. ఇండ్ల స్థలాలు, గుట్టలు, కొండలు, వెంచర్లు, పెట్రోల్బంకులు, ఖాళీ ప్లాట్లను సర్వేలో గుర్తించి యాదాద్రి భువనగిరి జిల్లాలో 20,273.0 ఎకరాలకు రైతు భరోసా నిధులు నిలిపి వేయాలంటూ జిల్లా అధికారులు నిర్ధారించారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని 73 మండలాల పరిధిలో గల 82,486 మంది రైతులకు గాను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన 73 గ్రామాల పరిధిలోని రైతులకు రైతు భరోసా కింద 111.72 కోట్ల నిధులను గత రెండు రోజుల క్రితం రైతుల ఖాతాల్లో జమ చేసింది. నల్గొండ జిల్లాలో 12,040 ఎకరాల భూమి సాగుకు యోగ్యం కాదని జిల్లా స్థాయి అధికార యంత్రాంగం నిర్ధారించింది. ఇదిలా ఉండగా ... యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,81,464 మంది రైతులకు రైతు భరోసా కింద రూ.366.99

2వ పేజీలో...




# అమల్లోకి ప్రవర్తన నియమావళి

(మొదటి పేజీ తరువాయి..)

ఉంటుంది. ఎవరు ఉల్లంఘించిన ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పదవీ కాలము మార్చి 29న ముగుస్తుంది. ఈలోపే ఎన్నికల ప్రక్రియను పూర్తిచేసేలా ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తారు. అదే రోజు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 10 వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. 11న నామినేషన్ల పరిశీలన 13న నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఇచ్చారు. ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుంది. మార్చి మూడున కౌంటింగ్ నిర్వహిస్తారు. మార్చి 8న ఎమ్మెల్సీ ఎన్నిక ప్రక్రియ పూర్తవుతుంది. ఈసారి ఓటర్ల సంఖ్య పెరిగింది. ఇంతకుముందు 22,554 మంది ఓటర్లు ఉండగా ప్రస్తుతము 24,905 కు చేరింది. ఈ ఓటర్ల జాబితా ఎన్నికల సంఘం 2024 డిసెంబర్ 30న ఓటర్ల తుది జాబితాను ప్రకటించింది. మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలో 24,905 మంది ఓటర్లు ఉండగా మహిళా ఓటర్లు 9965 కాగా పురుష ఓటర్లు 14,940 మంది ఉన్నారు. ఈసారి ఓటర్లు పెరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా 200 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నల్లగొండ జిల్లాలో 37 పోలింగ్ కేంద్రాలు 4,483 మంది ఓటర్లు ఉన్నారు. సూర్యాపేట జిల్లాలో 23 పోలింగ్ కేంద్రాలు 2637 మంది ఓటర్లు ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 పోలింగ్ కేంద్రాలు 921 మంది ఓటర్లు ఉన్నారు. ఖమ్మం జిల్లాలో 24 పోలింగ్ కేంద్రాలు 395 5 మంది ఓటర్లు ఉన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 23 పోలింగ్ కేంద్రాలు ఉండగా 1949 మంది ఓటర్లు ఉన్నారు. ములుగు జిల్లాలో 9 పోలింగ్ కేంద్రాలు ఉండగా 612 మంది ఓటర్లు ఉన్నారు. భూపాలపల్లి జిల్లాలో ఏడు పోలింగ్ కేంద్రాలు ఉండగా 323 మంది ఓటర్లు ఉన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 16 పోలింగ్ కేంద్రాలు ఉండగా 1618 మంది ఓటర్లు ఉన్నారు. వరంగల్ జిల్లాలో 13 పోలింగ్ కేంద్రాలు ఉండగా 2225 మంది ఓటర్లు ఉన్నారు. హనుమకొండ జిల్లాలో 15 పోలింగ్ కేంద్రాలు ఉండగా 5098 మంది ఓటర్లు ఉన్నారు. జనగామ జిల్లాలో 12 పోలింగ్ కేంద్రాలు ఉండగా 921 మంది ఓటర్లు ఉన్నారు. సిద్దిపేట జిల్లాలో నాలుగు పోలింగ్ కేంద్రాలు ఉండగా 163 మంది ఓటర్లు ఉన్నారు. అధికారులు పోలింగ్ కేంద్రాలు ఓటర్ల జాబితాలను సిద్ధం చేసి ఉంచారు. ఇక ఎన్నికల నిర్వహణ ప్రక్రియ విజయవంతానికి పూర్తిస్థాయి ఏర్పాట్లు చేసే పనిలో నిమగ్నమయ్యారు. రిటర్నింగ్ అధికారిగా నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వ్యవహరించనున్నారు. ఈ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పరిధిలో 12 జిల్లాలు ఉన్నాయి. నల్లగొండ మినహాయిస్తే 11 జిల్లాల్లో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు ఉంటారు. ఎన్నికల నిబంధనల ప్రకారం రిటర్నింగ్ అధికారి ఉన్న స్థానంలోనే నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు ఉన్నచోట కూడా నామినేషన్లు స్వీకరిస్తారా అనే విషయమై స్పష్టత రావాల్సి ఉంది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఇక అభివృద్ధి పనులకు బ్రేక్ పడింది. ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేసే అవకాశం లేదు. విధాన పరమైన నిర్ణయాలు తీసుకోకూడదు. ఎన్నికల సంఘం అనుమతి లేకుండా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టిన చర్యలు తీసుకుంటారు. నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల కారణంగా నేపథ్యంలో ఇక అభ్యర్థులు ప్రచారంపై మరింత ఫోకస్ పెట్టనున్నారు. ఇప్పటికే పలు ఉపాధ్యాయ సంఘాలు అభ్యర్థులను ప్రకటించింది. యుటిఎఫ్ నుండి అలుగుబెల్లి నర్సిరెడ్డి తిరిగి పోటీ చేస్తారు. పిఆర్టియునుండి పింగిలి శ్రీపాల్ రెడ్డి, బిజెపి అనుబంధ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తరపున పులి సరత్తమ్ రెడ్డి పేర్లను ఖరారు చేసిన సంగతి తెలిసిందే. ఇంకా మరి కొంతమంది పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఖరారైన అభ్యర్థులు ఇప్పటికే ఉపాధ్యాయులను కలుస్తూ మద్దతు తెలపాలని కోరుతున్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో ప్రవర్తన నియమావళి అమల్లోకి రావడంతో అభ్యర్థులు కూడా ప్రచారంలోకి దూసుకుపోనున్నారు. ఒకటి రెండు రోజుల్లో మిగిలిన సంఘాల అభ్యర్థుల పేర్లు కూడా ఖరారు కానున్నాయి.

# సమ్మెకు సిద్ధమైన 1962 సిబ్బంది






(మొదటి పేజీ తరువాయి..)

వారు మూగజీవాల సేవలో ముందుంటారు.కానీ వారు అందిస్తున్న సేవలపై ప్రభుత్వం మాత్రం శీతకన్ను చూపిస్తుందని 1962 సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 1962 పశు సంచార వాహన సేవలు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో మూగజీవాల ప్రాణాలు నిలుపుతున్నా,సిబ్బంది మాత్రం చాలీ చాలని జీతాలతో అలమటిస్తున్నారు. అదికూడా ఎప్పుడు వస్తుందో తెలియక అర్థాకలితో గడిపే పరిస్థితి ఏర్పడింది.ప్రభుత్వం సిబ్బంది జీతాల నిధులను విడుదల చేయకపోవడంతో కుటుంబ పోషణ రోజురోజుకూ భారంగా మారుతుందని సిబ్బంది వాపోతున్నారు.ప్రజా ప్రభుత్వంలోనైనా తమ బతుకులు మారుతాయని ఆశలు పెట్టుకున్న సిబ్బందికి నిరాశే మిగిలింది.ఇక చేసేదేమీలేక సిబ్బంది సమ్మె సైరన్ మోగించడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.దీంతో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సేవలు అందిస్తున్న సుమారు ఆరు వాహనాల సేవలు నిలిచిపోనున్నాయి.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి ఒక వాహనం చొప్పున 100 వాహనాలు సేవలు అందిస్తున్నాయి.1962 పశు సంచార వాహన సేవల్లో పశు వైద్యులు,పారామెడిక్,సహాయకులు,డ్రైవర్లు సేవలు అందిస్తుండగా,సిబ్బందికి గత కొన్ని నెలలుగా వేతనాలు లేక ఆర్థిక భారంతో కొట్టుమిట్టాడుతున్నారు.క్షేత్రస్థాయిలో మూగ జీవాలకు సేవలు అందిస్తున్నా, ప్రజలనుండి అభినందనలు తప్ప ప్రభుత్వం నుండి నిధులు అందక సిబ్బంది వేతనాలు మాత్రం అందడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 1962 మూగజీవాల సేవలను పటిష్టంగా అమలువరిచి క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసి సిబ్బందిని ఆదుకోవాలని కోరుతున్నారు.గతంలో కూడా మెరుపు సమ్మెకు పిలుపునివ్వడంతో ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని,ప్రజా ప్రభుత్వం మీద నమ్మకంతో సిబ్బంది కుటుంబ పోషణ భారం అవుతున్నా సేవలు మాత్రం నిబద్ధతతో చేస్తున్నామని ,ప్రభుత్వం స్పందించి తక్షణమే నిధులను విడుదల చేయాలని,లేదంటే ఫిబ్రవరి నెలలో సమ్మెకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు.

**నాలుగు నెలలుగా ఇబ్బందులు:**

జిల్లా పరిధిలోని నల్లగొండ,నకిరేకల్,నాగార్జునసాగర్,దేవరకొండ ,మునుగోడు,మిర్యాలగూడ నియోజకవర్గాలకు ఒక్కో అంబులెన్స్ చొప్పున మొత్తం 6 సంచార పశువద్యా సేవల వాహనాలు ఉన్నాయి,నియోజకవర్గ కేంద్రంగా అందుబాటులో ఉంటూ మండలాలు,గ్రామాల్లోని పశువులు,మేకలు,గొర్రెలకు అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నాయి.ఒక్కో వాహనంలోఒక వైద్యుడు,పారావిట్,హెల్పర్,డ్రైవర్ విధులు నిర్వహిస్తారు.అత్యవసర సేవలైన కాన్పులు,కుట్లు వేయడం,శస్త్ర చికిత్సలు చేయడం,చిన్నచిన్న దెబ్బలకు ప్రథమచికిత్సలు చేస్తుంటారు. ఒక్కో నియోజకవర్గంలోని 90 గ్రామాలకుపైగా అత్యవసర సంచార సేవలందిస్తున్న అంబులెన్స్ లోని వైద్యుడు,సిబ్బందికి నాలుగు నెలలుగా వేతనాలు రాకపోవడంతోవారు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.వెంటనే ప్రభుత్వం జీవికే ఈఎంఆర్ఐ సంస్థ స్పందించి తమకు వేతనాలు అందించాలని పని చేస్తున్న సిబ్బంది కోరుతున్నారు.

# తేలిన రైతు బంధు రంగు

(మొదటి పేజీ తరువాయి..)

కోట్ల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. కాగా 17,576 మంది రైతులకు గాను 26.99 కోట్ల నిధులను రైతు భరోసా కింద యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 17 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన 17 గ్రామాల రైతుల ఖాతాల్లో జమ చేశారు. ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వహించిన గ్రామసభల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా కింద 6,370 మంది రైతులు దరఖాస్తులు చేసుకున్నట్లు జిల్లా అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అందులో నల్గొండ జిల్లాలో 844, సూర్యాపేట జిల్లాలో 2028, యాదాద్రి భువనగిరి జిల్లాలో 2698 మంది రైతులు రైతు భరోసాకు దరఖాస్తులు చేసుకున్నారు. ప్రభుత్వం కొండలు, గుట్టలతో పాటు సాగుకు యోగ్యం కాని భూములకు రైతు భరోసా కింద నిధులను చెల్లించవద్దనే బృహత్కర లక్ష్యంతో క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం చేపట్టిన సర్వేలో 318 గ్రామాల్లో 20,277 ఎకరాలకు రైతు భరోసా నిధులు చెల్లించవద్దని నిర్ధారించారు. అందుకు అడ్డగూడూరు మండలంలోని 11 గ్రామాల్లో 351 ఎకరాలు, ఆలేరు మండలంలో 10 గ్రామాల్లో 1470 ఎకరాలు, ఆత్మకూరు మండలంలో 17 గ్రామాల్లో 304 ఎకరాలు, భూదాన్‌పోచంపల్లిలో 23 గ్రామాల్లోని 1793 ఎకరాల్లో, భువనగిరి మండలంలో 29 గ్రామాల్లో, 3738 ఎకరాల్లో, బీబీ నగర్ మండలంలోని 25 గ్రామాల్లో 1290 ఎకరాల్లో, బొమ్మలరామారం మండలంలోని 23 గ్రామాల్లో 1560 ఎకరాల్లో, చౌటుప్పల్ మండలంలో 18 గ్రామాలకు 2024 ఎకరాలకు, గుండాల మండలంలో 17 గ్రామాల్లో 226 ఎకరాలకు, మోటకొండూర్ మండలంలో 11 గ్రామాలకు 176 ఎకరాలు, మోత్కూరు మండలంలో 13 గ్రామాల్లో 164 ఎకరాలకు, సంస్థాన్‌నారాయణపురం మండలంలో 14 గ్రామాల్లోని 650 ఎకరాలకు, రాజాపేట మండలంలో 19 గ్రామాల్లోని, 1173 ఎకరాలకు, రామన్నపేట మండలంలోని 21 గ్రామాల్లో 234 ఎకరాలకు, తుర్కపల్లి మండలంలో 22 గ్రామాల్లోని 3130 ఎకరాలకు, వలిగొండ మండలంలో 30 గ్రామాల్లో 374 ఎకరాలకు, యాదగిరిగుట్ట మండలంలో 15 గ్రామాల్లో 1813 ఎకరాల చొప్పున జిల్లాలో 318 గ్రామాల్లో 20,277 ఎకరాల భూములు సాగుకు యోగ్యంగా లేవని, వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాల వారీగా నిర్ధారణ చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపించారు. గత కొన్నేండ్లుగా ప్రభుత్వం రైతు భరోసా నిధులను ఎకరాకు రూ.5వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేస్తుండడంతో ప్రస్తుతం జిల్లాలో 20,277 ఎకరాలకు చెల్లింపులు నిలిపివేయడంతో ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయం ప్రయోజనం చేకూరే అవకాశాలు లభించినట్లు అయ్యింది.

# ప్రాజెక్టులు, స్థానిక పనులకు ఇసుకను అందుబాటులో ఉండేలా చూడాలి

(మొదటి పేజీ తరువాయి..)



అధ్యక్షతన జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం ఉన్న వంగమర్తి ఇసుక రీచ్ లో ఇసుక తవ్వకాన్ని మరో ఆరు నెలలు పొడిగిస్తు కమిటీ తీర్మానించింది. వంగమర్తి ఇసుక రీచ్ నుండి 3,66,613 క్యూబిక్ మీటర్ల ఇసుకను తవ్వేందుకు జిల్లా స్థాయి ఇసుక కమిటీ ఆమోదిస్తూ ఇక్కడి నుండి తీసిన ఇసుకను నల్గొండ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులైన ఉదయ సముద్రం, ఎస్ ఎల్ బి సి, మున్సిపల్ పనులు, వైటిపిఎస్, కకిష్టరం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులకు ఉపయోగించాలని తీర్మానించింది. అంతేకాక మూసి ఎగువన కొత్తగా గుర్తించిన ప్రాంతంలో 70980 క్యూబిక్ మీటర్ల ఇసుక తవ్వకానికి కమిటీ అనుమతిస్తూ ఇందుకు సంబంధించి మూడు నెలల్లో మైనింగ్ అనుమతుల ప్రణాళిక సమర్పించాలని ఆదేశించింది. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా గనుల శాఖ సహాయ సంచాలకులు శామ్యూల్ జాకబ్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, భూగర్భ జలవనరుల శాఖ అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఉపాధి హామీ పనులు 20 రోజుల పూర్తి చేసిన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామని నిబంధనలు ఎత్తివేయాలి

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్..

**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త జనవరి 30:** ఉపాధి హామీ పనులు 20 రోజుల పూర్తి చేసిన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామన్న నిబంధనలు ఎత్తివేయాలి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వేములకొండ పుల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు.గురువారం మండల పరిధిలోని రాజవరం గ్రామంలో సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో సీనియర్ నాయకులు వేములకొండ పుల్లయ్య మాట్లాడుతూ భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ 12 వేల రూపాయలు ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అర్హులైన వారందరికీ ఇవ్వాలని అన్నారు.ఉపాధి హామీ పనులు 20 రోజులు పని చేయాలని నిబంధనలను ప్రభుత్వం వెంటనే వెనుకకు తీసుకోవాలని అన్నారు. రేషన్ కార్డు అప్లై చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ ఇవ్వాలని , 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేసిన అది కొందరికే కాని అందరికీ కావడం లేదని అన్నారు. ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చి ప్రజలను మబ్బిపెట్టి కాలయాపన చేస్తున్నారు .కానీ సంవత్సరం గడుస్తున్నా ఇంతవరకు ఏ నిరుపేద కుటుంబానికి హామీ ఇచ్చిన పథకం పూర్తిగా అందలేదన్నారు. మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అని



చెప్పిన అధికార ప్రభుత్వం సంవత్సరం గడుస్తున్నా కానీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారు అని సిపిఎం పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జటావత్ రవి, ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్, సిఐటియు మండల కార్యదర్శి షేక్ చాంద్పాషా, రాజవరం గ్రామ శాఖ కార్యదర్శి బుర్రి సైదయ్య, శివ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధపు మాటలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్



**హాలియా, ప్రభాతవార్త, జనవరి 30:** కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు మాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందని అనుముల మండల టిఆర్ఎస్ నాయకులు అన్నారు. టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సాగర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆదేశానుసారం గురువారం హాలియాలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తప్పుడు మాటలతో ప్రజలు నమ్మి ఓటేస్తే నట్టింటే ముంచిన రేవంత్ రెడ్డి సర్కారుకు రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. 420 రోజుల్లో ప్రజల సమస్యలు ఏం నెరవేర్చారని ఏమి అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. 420 హామీల్లో ఏ హామీలను నెరవేర్చారన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, జవ్వాజి వెంకటేశ్వర్లు, నల్గొండ సుధాకర్, బందిలి పెద్ద సైదులు, ధోరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్ ,సురభి రాంబాబు, ఎల్లయ్య, సైదాచారి, ఆంజనేయులు, లింగయ్య, శ్రీకర్ , టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 30:** మహాత్మా గాంధీ 77వ వర్ధంతి కార్యక్రమాన్ని హాలియా మున్సిపాలిటీలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాలియా ప్రధాన సెంటర్లోని గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. క కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం అనుముల మండలం అధ్యక్షులు వీరమల్ల కృష్ణయ్య, హాలియా మున్సిపాలిటీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మంచుకొండ ప్రభాకర్ , నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు చీదళ్ళ లింగయ్య ,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు సతీష్, సాయిబాబా ఆలయ ఛైర్మెన్ తెలపోలు శేఖర్, ది హాలియా కిరాణా అండ్ జనరల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొండూరు వేంకటేశ్వర్లు,మండల ఆర్యవైశ్య సంఘం జనరల్ సెక్రెటరీ పాంపాటి శ్రీనివాస్, ట్రెజరర్ కొండూరు గణేశ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్ ,వాసవి క్లబ్ నాయకులు గట్టు వేంకటేశ్వర్లు, కొండూరు శోభన్ బాబు,గందే మహేష్, ఆర్య వైశ్యలు బచ్చు లక్ష్మీకాంతం, సముద్రాల దామోదర్, సముద్రాల శ్రీనివాస్, చీదళ్ళ బొర్రయ, మంచుకొండ వెంకటేశ్వర్లు, పెట్నకోటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి: మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు

*హాలియా, ప్రభాతవార్త, జనవరి 30:*



నాగార్జునసాగర్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు అన్నారు. గురువారం హాలియాలో నియోజకవర్గం ఇంచార్జ్ మువ్వ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి పలాలను ఎలా వర్ణించగలమని ఆ అభివృద్ధి తల్లి ప్రేమ లాంటిదని అందువల్లనే నేటి తరము కూడా తెలుగుదేశం పార్టీని వీడలేకపోతున్నారు అని అన్నారు. రాష్ట్రంలో సభ్యత్వ నమోదు చాలా స్పీడ్ గా పరిగెత్తడం దానికి నిదర్శనం అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్లు ఉడుతూరి నరసింహారెడ్డి, మంద తిరుపతయ్య, సబ్బు బలరాం రెడ్డి, కొట్టే శీను, షేక్ జమీల్, పాతనబోయిన సైదులు, దాసరి సైదులు, బిక్షం, కంచర్ల వెంకన్న , వేముల రామస్వామి, ముజా రవి , ఉపేందర్, సక్రు నాయక్ , హరినాయక్, దాసరి శ్రీను , జంపాల అనంతయ్య, బచ్చు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 15 వరకు 100 శ్రీనిధి రికవరీ జరగాలి: మున్సిపాలిటీ కమిషనర్



**హాలియా, ప్రభాతవార్త, జనవరి 30:** ఫిబ్రవరి 15వ తేదీ వరకు 100 శ్రీనిధి రికవరీ జరగాలని హాలియా మున్సిపాలిటీ కమిషనర్ రామదుర్గారెడ్డి అన్నారు. గురువారం జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో ఏ ఎల్ ఎఫ్ ఆర్ పిల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎల్ఎఫ్ వారీగా శ్రీనిధి రికవరీ మీద రివ్యూ తీసుకున్నారు ప్రస్తుతం హాలియా మున్సిపాలిటీలో 60 గా శ్రీనిధి రికవరీ పర్సంటేజ్ ఉన్నదని ఫిబ్రవరి 15వ తేదీలోపు 100 శ్రీనిధి రికవరీని పూర్తి చేయాలని లేని పక్షంలో తగు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో శ్రీనిధి జోనల్ మేనేజర్ అనంత కిషోర్, రీజినల్ మేనేజర్ శ్రీలేఖ , మెప్మా డీఎంసీ శివాజీ, టిఎంసి పద్మ , అసిస్టెంట్ మేనేజర్ మహేష్, హాలియా ఆర్పిలు తదితరులు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## జాతీయ రహదారిపై కంటైనర్ లారీని వెనుక నుంచి ఢీ కొట్టిన ట్రావెల్స్

బస్సు బస్సుడ్రైవర్ కి తీవ్ర గాయాలు ప్రయాణికులు సురక్షితం

**మునగాల జనవరి 30 ప్రభాతవార్త**



జాతీయ రహదారి 65 పై మండల పరిధిలోని మొద్దుల చెరువు సమీపంలో గురువారం తెల్లవారు జామున కోదాడనుండి హైదరాబాదు వైపు వెళుతున్న కంటైనర్ లారీని వెనుక నుండి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు వేగంగా ఢీకొన్న సంఘటనలో బస్సు డ్రైవర్ కు తీవ్ర గాయాలైన సంఘటన గురువారం చోటుచేసుకుంది, ప్రత్యక్ష సాక్షులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జాతీయ రహదారిపై కోదాడ నుండి హైదరాబాదు వైపు వెళుతున్నటువంటి కంటైనర్ లారీని ట్రావెల్స్ బస్సు డ్రైవరు అజాగ్రత్తగా అతివేగంగా నడపడంతో ఎదురుగా ఉన్న కంటైనర్ లారీని బస్సు ఢీకొనడంతో బస్సు క్యాబిన్ ముందు భాగం పూర్తిస్థాయిలో దెబ్బ తినడంతో, బస్సు క్యాబిన్లో కాళ్లు చేతులు ఇరుక్కొని పోయి డ్రైవర్ తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, స్థానిక పోలీసులు రెండు గంటలపాటు శ్రమించి బస్సు డ్రైవర్ను బయటికి తీశారు, అనంతరం బస్సు డ్రైవర్ కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం సూర్యాపేట వైద్యశాలకు తరలించారు, జరిగిన ప్రమాద సంఘటనలో బస్సులోని ప్రయాణికులంతా క్షేమంగా బయటపడటంతో ప్రయాణికులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన స్థలంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు.

## తాటి చెట్టు పై నుండి పడి గీతా కార్మికుడు మృతి

*తుంగతుర్తి.జనవరి 31. ప్రభాతవార్త*



తాటి చెట్టు పైనుంచోని పడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన గురువారం అన్నారం గ్రామంలో చోటుచేసుకుంది గ్రామస్తులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన తండ రాజయ్య (43) సంవత్సరాల వృత్తిరీత్యా రోజువారీగా తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీసేవాడు ఈ క్రమంలో తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీస్తుండగా ప్రమాదవశాస్తు కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు మృతునికి భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి భార్య పిల్లల బంధువుల ఆర్తనాదాలు పలువురిని కంటతడి పెట్టించాయి

## సాగర్ ఎడమకాల్వలో మృతదేహం లభ్యం

**మిర్యాలగూడ, జనవరి 30 ప్రభాతవార్త**



మనస్థాపంతో ఇల్లు విడిచి వెళ్లిన రెవిన్యూ ఉద్యోగి నాగార్జునసాగర్ ఎడమకాలువలో శవంగా దొరకడంతో విషాదంగా మారింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. త్రిపురారం మండలం బెజ్జికల్ గ్రామానికి చెందిన నూనె ప్రవీణ్కుమార్(30) జూనియర్అసిస్టెంట్గా మిర్యాలగూడ తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నాడు. పట్టణంలోని రెడ్డి కాలనీలో అద్దె ఇంట్లో నివాసముంటున్నాడు.కాగా తనకు కంప్యూటర్ అపరేటింగ్ రావట్లేదని కుటుంబ సభ్యులతో పలు సార్లు బాధను వెళ్లబోస్తున్నాడని, ఈ క్రమంలో ఈనెల 28 రాత్రివేములపల్లి మండలకేంద్రంలోని సాగర్ ఎడమకాలువ వద్దకు చేరుకొని తన స్కూటిని అక్కడే నిలిపివేసి కాలువలో దూకి అత్మహత్యకు పాల్పడినట్లుతెలిపారు. కుమారుడి ఫోన్ స్విచ్ అఫ్ చేయడంతో 29న మృతుడి తండ్రి రాములు మిర్యాలగూడ ఒన్టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతోగాలింపు చర్యలు చేపట్టారు. లాస్ట్ ఫోన్ సిగ్నల్ వేములపల్లి కాలువ వద్ద ముగియ డంతో పరిశీలించగా కాల్వకట్టపై స్కూటి కనిపించింది. దీంతోగాలింపు చర్యలు చేపట్టిన పోలీసులకు మిర్యాలగూడ మండలం దొండవారిగూడెం వద్ద గురువారం మృతదేహం లభించింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా అసుపత్రికి తరలించారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఒన్టౌన్ ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు.

# గాంధీ విగ్రహానికి వినతి పత్రం

***నడిగూడెం, జనవరి 30, ప్రభాతవార్త:***

భారత రాష్ట్ర సమితి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి గురువారం వినతి పత్రం బి ఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సమర్పించడం జరిగింది. సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్ మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఈ జనవరి 30న 420 రోజులు పూర్తి చేసు కుంటుందన్నారు. మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలను మోసం చేస్తూనే ఉన్నాడు అన్నారు . ఆరు గ్యారెంటీల కార్డుకు ఇచ్చిన 420 హామీలను పాత రేసిందు అన్నారు. అధికారంలోకి వచ్చి 420 రోజులు అవుతున్నా ఇంతవరకు ఏ ఒక్క హామీ అమలు చేయకుండా కాలయాపన చేస్తూ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.ఇకనైనా ఈ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని రైతులను ప్రజలనకు మహిళలకు విద్యార్థులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్. మాజీ సర్పంచులు దున్న



సుధాకర్. నూనె నాగన్న. పార్టీ సీనియర్ నాయకులు. బొల్లం శ్రీనివాస్. వందనపు మోహన్ రావు. గజ్జి అప్పారావు. మో రిశెట్టి రమణ. పల్లపు చిన్నులు.దున్న రవి ఉద్యమ నాయకులు ప్రవీణ్.మైనార్టీ నాయకులు. ఎస్ కే జలీల్ బుడే సాహెబ్ బై గౌస్ మండల యూత్ నాయకులు మేకల వీరబాబు. కన్నెబోయిన మురళీకృష్ణ.బొల్లం ఎల్లేష్.శ్రీరాముల వీరస్వామి. పార్టీ నాయకులు శ్రీరాముల సైదులు. గుంజ వీరబాబు, బడేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్టులు

***కోదాడ, జనవరి 30, ప్రభాతవార్త:***



విద్యార్థుల్లో అంతర్గతంగా ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్టులు ఎంతో దోహదపడతాయని టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీ నారాయణ రెడ్డి, సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ లు గురువారం కోదాడ పట్టణంలోని ఎమ్మెస్ కళాశాలలో కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. సమాజంలో ఉన్న సమస్యలను వెలికి తీసి పరిష్కారమార్గం చూపడంతో పాటు విద్యారంగ అభివృద్ధి కోసం కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. టాలెంట్ టెస్టులు రాయడంతో విద్యార్థులకు పరీక్ష అంటే భయాందోళనలు దూరమవుతాయి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యార్హతలతో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ఉన్నారని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అందరూ పేదవారని, పేదరికంలో పుట్టడం తప్పు కాదని పేదరికంలోనే చనిపోవడం తప్పు అవుతుందని విద్యార్థులు పేదరికం జయించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా విద్యార్థులకు అందిస్తున్న మార్గదర్శకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు కాగా ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పదవ తరగతి టాలెంట్ టెస్ట్ కు కోదాడ నియోజకవర్గం నుండి అన్ని మండలాల నుండి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సుమారు వందమందికి పైగా హాజరయ్యారు. గ్రాండ్ టెస్ట్ ముగిసిన అనంతరం కీ పేపర్ ను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ విడుదల చేశారు.కోదాడ ఎలక్ట్రానిక్ అధ్యక్షులు పడిశాల రఘు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ కళాశాల సీఈఓ ఎస్ఎస్ రావు త్రివేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, టి యు డబ్ల్యు జే 143 జిల్లా ప్రధాన కార్యదర్శి హరికిషన్ రావు, టి యు డబ్ల్యు జే హెచ్ 143 స్టేట్ కౌన్సిల్ మెంబర్ బంకా వెంకటరత్నం, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మాతంగి సురేష్ ,ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి గంధం వెంకటనారాయణ, ప్రెస్ క్లబ్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు కొలిచలం నరేష్,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్ పూర్ణచంద్రరావు, తంగళ్ళ పల్లి, లక్ష్మణ్ తోటపల్లి నాగరాజు, చీమ శేఖర్, వాసు, శ్రీకాంత్, నజీర్, సత్య రాజు సునీల్. నాగేంద్రబాబు, సతీష్. తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆందోళన చెందవద్దు వ్యవసాయ శాస్త్రవేత్తలు

***మునగాల జనవరి 30 ప్రభాతవార్త***

రైతుల ఆందోళన చెందవద్దని వ్యవసాయ కె.వి.కె శాస్త్రవేత్తలు నరేష్ చైతన్య, ఆదర్శ్ , డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తాడు వాయి గ్రామంలో వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీనెక్స్, అంకూర్, గడ్డిపల్లి నుంచి తీసుకొచ్చిన విత్తనాలు, ఇంకా కొన్ని ఇతర ప్రైవేటు కంపెనీలకు సంబంధించిన సన్న రకం వరి విత్తనాలు డిసెంబర్ 10 తారీకు లోపల నాట్లు వేయడం వలన చల్లుకోవడం వల్ల తల్లి కర్ర, పిల్ల కర్ర ఈని, కంకులు వస్తున్నాయి అనే ఫిర్యాదు అందడంతో పరిశీలించినట్లు తెలిపారు. రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ యూనివర్సిటీ సిఫారసు మేరకు ఒక బస్తా యూరియా ను వేసి, మరొక 7 నుండి 10 రోజుల వ్యవధిలో మరొక్క సారి



ఇంకో బస్తా యూరియా చొప్పున వేసుకున్నట్లయితే నష్టాన్ని అధిగమించడానికి అవకాశం ఉందని రైతులకు సూచించారు. వ్యవసాయ శాఖ సూచన మేరకు రైతులు నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ ఎల్లయ్య మండల వ్యవసాయ అధికారి రాజు వ్యవసాయ విస్తరణ అధికారి భవాని రైతులు శివకృష్ణ ,ఉపేందర్ రావు , నాగయ్య పాల్గొన్నారు.

# 420 హామీలు అమలు చేయాలి

***మునగాల జనవరి 30 ప్రభాతవార్త***

నాడుఅధికారం కోసం ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి నేడు ఆహామీలను అమలు చేయకుండా కాలం గడిపేస్తున్నారని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ అన్నారు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపులో భాగంగా గురువారం మండల కేంద్రంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు .అనం తరం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే 420 హామీలను అమలు చేయాలని గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గాంధీల పేరు పెట్టుకుని ప్రజలను మోసం చేస్తూ ఆయన ఆశయాలను నిర్వీర్యం చేస్తున్నారని, 420 హామీల పుణ్యమాంటూ 410మంది రైతులు, వంద మంది ఆటో డ్రైవర్లు 35మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకోగా 55మంది గురుకుల విద్యార్థులు ప్రభుత్వ నిర్లక్ష్యయ పాలనలో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలను అమలు చేయాలని లేని ఎడల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో మునగాల తాడువాయి పీఏసీఎస్ చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, మండల కార్యదర్శి ఎలక వెంకట్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ, పార్టీ నాయకులు ఎల్ పిరామయ్య, నాగిరెడ్డి, శ్రీను, ఇంద్ర శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా గాంధీ వర్ధంతి

***నడిగూడెం, జనవరి 30, ప్రభాతవార్త:***



మండల కేంద్రమైన నడిగూడెంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీ పార్కులో నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర ఉద్యమంలో గాంధీ నిర్వహించిన పాత్ర వివరించారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయా లన్నారు. అహింసా మార్గంతో అనుకున్న లక్ష్యాలను సాధించారన్నారు. జాతిపిత బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోళ్ళ నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు గుండు శ్రీనివాస్, పందిరి వెంకటరెడ్డి, కాసాని వెంకన్న, దున్న లింగయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, పల్లపు శ్రీను, కొండా వెంకన్న, షేక్ మోలానా, వల్లపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ కార్యవర్గాలు ఎన్నిక

***నడిగూడెం, జనవరి 30, ప్రభాతవార్త:***



మండలంలోని చాకిరాల గ్రామ ఎంఆర్పిఎస్ కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడు ఎం సైదులు, ఎమ్మెస్పీ అధ్యక్షుడు మిట్ట గగనుపుల మోసే, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాతంగి జాను, ఉపాధ్యక్షుడిగా మాతంగి సురేష్, చేకూరి నాగరాజు, ప్రధాన కార్యదర్శి యాతాకుల నాగార్జున, కార్యదర్శిగా మాతంగి స్వామి, కోశాదికారిగా కిరణ్, ప్రేమ్ ను ఎన్నుకున్నారు. అదేవిధంగా రామచంద్రపురం గ్రామ శాఖ అధ్యక్షుడిగా కందుకూరి మధు, ఉపాధ్యక్షుడిగా తరుణ్ ను ఎన్నుకున్నారు. ఫిబ్రవరి 7న జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# కాంగ్రెస్ ఆధ్వర్య లో మహాత్మా గాంధీ వర్ధంతి

***కోదాడ టౌన్ జనవరి 30***



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ వర్ధంతి కార్యక్రమం గురువారం నిర్వహించారు. స్థానిక గ్రంథాలయం పార్క్ నందు గల మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశ స్వతంత్ర ఉద్యమం లో మహాత్ముని పాత్ర కీలకమన్నారు. మహాత్ముని ఆశయం సాధనకు ప్రతిఒక్కరు అయన బాటలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమం లో డీసీసీసీ డెలిగాట్ చింతకుంట్ల లక్ష్మినారాయణ, జిల్లా గ్రంథాలయల చైర్మన్ వంగవీటి రామారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, వెంకటేశ్వర్లు, డేగ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దేహదారుద్యానికి ఉపయోగపడతాయి

*రామన్నపేట, జనవరి 30 ప్రభాతవార్త*

క్రీడలు మానసిక ఉల్లాసానికి దేహదారుద్యానికి ఉపయోగపడతాయని రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రహత్ కాణం తెలిపారు. నెహ్రూ యువజన కేంద్రం నల్లగొండ వారి సహకారంతో గత రెండు రోజులపాటు నిర్వహించిన యువజన క్రీడా ఉత్సవాల్లో విజేతలకు గురువారం బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా కబడ్డీ,వాలీబాల్, షటిల్, బ్యాడ్మింటన్ అథ్లెటిక్స్ విభాగంలో 100 మీటర్ల రన్నింగ్, 200 మీటర్ల రన్నింగ్ లో విద్యార్థినీ విద్యార్థులకు వేర్వేరుగా పోటీలను నిర్వహించినట్లు రోజు యువజన కేంద్రం జిల్లా యువజన అధికారి



ప్రవీణ్ సింగ్ వీటిని ప్రారంభించినట్లు ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను సర్టిఫికెట్లను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి వెంకటేశ్వరరావు అకాడమీకు కోఆర్డినేటర్ డాక్టర్ జై చిన్న బాబు ఇతర అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు

# స్వాతంత్ర్య అమరవీరులకు ఘన నివాళులు

*భువనగిరి జనవరి, 30 ప్రభాతవార్త :*



దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులను స్మరించుకుంటూ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం జిల్లా సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామనే సంకల్పాన్ని చాటుతూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మోనం పాటించారు.

# విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

*భువనగిరి రూరల్ జనవరి 30 ప్రభాతవార్త :*



పట్టణ కేంద్రానికి చెందిన విశ్వకర్మ వడ్రంగి పారిశ్రామిక సంఘం సభ్యులు కలకొండ వెంకట చారి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తరుణంలో కాలు కొట్టివేయడం జరిగింది. విషయం తెలుసుకున్న విశ్వకర్మ సంగం సభ్యులు ఆసుపత్రిలో ఆయనను పరామర్శించి తమ వంతు సహాయంగా గురువారం సంఘం నుండి 20వేలు అధ్యక్షులు చెన్నోజు నరేంద్ర చారిఆధ్వర్యంలో అందజేశారు. ఈ సహాయ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చెన్నోజు బ్రహ్మాచారి, ప్రధాన కార్యదర్శి పాములపర్తి లక్ష్మీనారాయణ, కోశాధికారి రాళ్ల బండి శ్రీధర్ చారిపాల్గొన్నారు

# మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు.

*మోత్కూర్ జనవరి 30 ప్రభాతవార్త*

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 420 రోజులు గడుస్తున్న వాటిని అమలు చేయడం లేదని కాంగ్రెస్ పార్టీ కనువిప్పు కలగాలని కోరుతూ బి ఆర్ఎస్ పార్టీ మోత్కూర్ అడ్డగూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి గురువారం వినతి పత్రం అందజేశారు రైతులకు కార్మికులకు విద్యార్థులకు వృద్ధులకు విద్యార్థులకు ఉద్యోగులకు నిరుద్యోగులకు మహిళలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చినంక వాటిని విస్మరించి పాలన కొనసాగిస్తుందని వారు వినతిపత్రంలో కోరారు ఇక ముందైనా కాంగ్రెస్ పార్టీ కనువిప్పు చేసుకుని ఇచ్చిన 42 హామీలను అమలు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఆదుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలోమోత్కూరు, అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు జంగా శ్రీను, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు కొనతం యాకూబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేంద్ర నాథ్, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, జిల్లా నాయకులు మరి అనిల్, బయ్యని పిచ్చయ్య, దబ్బటి శైలజ, దాసరి తిరుమలేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జిమల్లేష్, జిల్లా యువజన నాయకులు కూరెళ్ల పరమేష్, మొరిగాల శ్రీను, మహిళా అధ్యక్షురాలు కట్ట ఇంద్రజ్యోతి, సింగిల్ విండో డైరెక్టర్ సామ పద్మా రెడ్డి, మాజీ కోఆప్షన్ మెంబర్ మాదాను ఆంటోనీ, కోక బిక్షం,వార్డు అధ్యక్షులు చేతరాశి వెంకన్న, అన్నం దాసు విద్యాసాగర్, బోడ శ్రీను, కొమ్ము సైదులు,సూదగాని వెంకన్న, కనుక రాజు, తాటి లక్ష్మణ్, కొనటం మహేందర్ రెడ్డి, భాష బోయిన బిక్షం, సోషల్ మీడియా కన్వీనర్లు పొన్నెబోయిన మత్స్యగిరి, జిట్ట సాయికుమార్, యువజన ఉపాధ్యక్షులు కూరెళ్ళ ఇంద్రశే కర్, దండ్ల కళ్యాణ్, బందెల శ్రీను, టిఆర్ఎస్వీ అధ్యక్షులు జంగా శివ,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చుక్క అశోక్, ప్రధాన కార్యదర్శి కూరెళ్ళ రమేష్, దాసరి నరేష్,మైనార్టీ నాయకులు ఎండి జలాల్, ఎండి యూసుఫ్, నాయకులు దండ్ల కిష్టయ్య, అన్నదాసు మచ్చ గిరి, బుర్ర వెంకన్న, రుద్ర పెల్లి గణేష్, పంజాల మహేందర్, చేతరాశి నరేష్, కురుమిళ్ళ నరేష్, దాసరి ఎలేందర్, కన్నెబోయిన గిరి, కన్నెబోయిన పరమేష్, జిట్టాచింతయ్య, దాసరి రామకృష్ణ, చుక్క కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి



# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలతో గాంధీ విగ్రహానికి వినతి

*భువనగిరి రూరల్ జనవరి 30 ప్రభాతవార్త*

:జాతిపిత, మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్,సింగిల్ విండో నోముల పరమేశ్వర రెడ్డి, జిల్లా నాయకులు కుతాడి సురేష్,వళ్లపు విజయ్,బతక అశోక్,బామరపు బాలరాజు,పండుగ కిరణ్,దాండబోయిన బాలరాజు,గంజి సందీప్ కుమార్,గాజుల నవీన్, యాకూబ్,షరీఫ్,మోతే మన ోహర్,భాషీర్,లక్ష్మణ్, నరసింహ,పల్లేపాటి కొండల్, సామల చంద్ర మోహన్,నాగారం నరేష్,మిర్యల శేషు,సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గుండాలలో మహాత్మా గాంధీ వర్ధంతి

*గుండాల, జనవరి 30 ప్రభాతవార్త*

:మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో అన్న మహాత్మా గాంధీ విగ్రహానికి టి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్ముని విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు .సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు యండి .ఖలీల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు పూర్తయిన, ఇప్పటివరకు ఎన్నికలలో ఇచ్చిన 420 హామీలు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం ప్రసాదించాలంటూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మందడి రామకృష్ణారెడ్డి ,బబ్బురి సుధాకర్ ,గిరికత్తుల శ్రీనివాస్ గౌడ్ ,చెన్నారెడ్డి, ఆవుల శివ ,అన్నపర్తి కిష్టయ్య, కోమటి వెంకటేష్ ,మాదరబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు

# స్వాతంత్ర్య అమరవీరులకు ఘన నివాళులు

*భువనగిరి జనవరి, 30 ప్రభాతవార్త*



: దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులను స్మరించుకుంటూ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం జిల్లా సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామనే సంకల్పాన్ని చాటుతూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మోనం పాటించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ జగన్మోహన్ ప్రసాద్ , వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

*భువనగిరి రూరల్ జనవరి 30 ప్రభాతవార్త :*

పట్టణ కేంద్రానికి చెందిన విశ్వకర్మ వడ్రంగి పారిశ్రామిక సంఘం సభ్యులు కలకొండ వెంకట చారి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తరుణంలో కాలు కొట్టివేయడం జరిగింది. విషయం తెలుసుకున్న విశ్వకర్మ సంగం సభ్యులు ఆసుపత్రిలో ఆయనను పరామర్శించి తమ వంతు సహాయంగా గురువారం సంఘం నుండి 20వేలు అధ్యక్షులు చెన్నోజు నరేంద్ర చారిఆధ్వర్యంలో అందజేశారు. ఈ సహాయ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చెన్నోజు బ్రహ్మాచారి, ప్రధాన కార్యదర్శి పాములపర్తి లక్ష్మీనారాయణ, కోశాధికారి రాళ్ల బండి శ్రీధర్ చారిపాల్గొన్నారు.

# గాంధీ జీవితం స్ఫూర్తిదాయకం

*ఆత్మకూరు(ఎం) జనవరి 30 ప్రభాతవార్త:*

గాంధీజీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో గాంధీ జాతిని ఏకం చేసేందుకు సత్యం, ధర్మం,అహింసను ఆయుధంగా మలుచుకున్నారని పలువురు గుర్తు చేశారు. ఎందరో దేశభక్తుల ఐక్యమత్యం తో స్వాతంత్రాన్ని సాధించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,తాజా మాజీ ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం,మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా,పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్ బత్తిని పుల్లయ్య గౌడ్, నోముల వెంకన్న,ఎద్దు వెంకన్న, బీసీ సెల్ అధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిత్రల అనిల్ గౌడ్, కట్టెకోల హనుమంతు, బొబ్బల అంజిరెడ్డి గుండెగాని కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో ప్రజా పాలనకాదు ...ప్రజా వ్యతిరేక పాలన సాగుతోంది

....జాతిపిత మహాత్మాగాంధీకి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై వినతిపత్రం

...మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



**మునుగోడు,జనవరి30,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజా పాలనకాదు, ప్రజా వ్యతిరేక పాలన సాగుతోందని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మందుల సత్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే హాజరయ్యారు. గాంధీజీ వర్ధంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలముందు అలవికాని వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు. తామే గాంధీ వారసులమంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. చేతగాని అలవికాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయ్యిందని అన్నారు. రైతుభరోసా, పెట్టుబడి సాయం, బిసి, ఎస్సీ డిక్లరేషన్ తదితర హామీలతో ఎన్నికల్లో ఓట్లకోసం వాగ్దానం చేసిన ఈ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. అబద్దపు, మోసకారి మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేటికీ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి పూర్తిగా నెరవేర్చలేదని ,అబద్దపు మాటలతో కాలయాపన చేస్తుందని అన్నారు. నేడు రైతుల ఆత్మహత్యలకు కారణం ప్రభుత్వ వైఫల్యాలని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు, ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని, కెసిఆర్ పాలనలో సంక్షేమపథకాలు అందరికీ అందించారని పేర్కొన్నారు. ఇది ప్రజా పాలన కాదు, ప్రజాద్రోహ పాలన అని, రైతులు ,విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నా కనికరంలేని రాక్షస పాలనతో, నిరంకుశ ధోరణితో వ్యవహరిస్తోందని అన్నారు. రైతులను అరెస్టు చేస్తూ ,ప్రజా కంఠక పాలన చేస్తున్నారని, చెప్పింది మరచి వాగ్దానాలను తుంగలో తొక్కిన ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ అభివృద్ధి, అస్థితత్వంపై దెబ్బతీసేవిదంగా ప్రవర్తిస్తున్నారని ,ఎక్కడికక్కడ దోపిడి పాలన తప్ప మంత్రులు, నాయకులకు ప్రజల గోస పట్టడంలేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పల్లె రవికుమార్, మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్, నాయకులు పోలగోని సైదులు, ఏరుకొండ శ్రీనివాస్, ఎడవెల్లి సురేష్, ఈద శరత్‌బాబు, పూలె వెంకనన, మేకల శ్రీనివాస్‌రెడ్డి, ఐతగోని విజయ్, పందుల పాపయ్య, జీడిమెట్ల జలంధర్, సింగం సైదులు, బండారు శ్రీనివాస్, బోయపర్తి సురేందర్, పందుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీజీకి వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



**చండూరు,జనవరి30,ప్రభాతవార్త:**

భారత రాష్ట్ర సమితి పార్టీ ఆదేశానుసారం, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపుమేరకు మునుగోడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గురువారం చండూరు పట్టణ కేంద్రంలో గల జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి మోసపూరిత అబద్దపు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబద్దపు 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 420రోజులు గడుస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చక మాయ మాటలతో కాలం వెళ్లదీస్తుందన్నారు. ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటీ నెరవేర్చేవరకు బిఆర్ఎస్ పార్టీ తరుపున కెసిఆర్ ,కెటిఆర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామని మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్, మాజీ ఎంపిపి తోకల వెంకన్న, మాజీ కౌన్సిలర్లు అన్నెపర్తి శేఖర్, గుంటి వెంకటేశం, చిలుకూరి రాధిక శ్రీనివాస్, జిల్లా నాయకులు తేలుకుంట్ల చంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు ఎత్తపు మధుసూదన్, యువజన విభాగం జిల్లా నాయకులు అనిల్‌రావు, బొడ్డు సతీష్, సుదర్శన్, నెర్మట సర్పంచ్ నందికొండ నర్సి రెడ్డి, నారపాక శంకర్, నల్ల లింగయ్య, బొడ్డు మురళి, పెద్దగోని వెంకన్న, తేలుకుంట్ల జానయ్య, వడ్డేపల్లి గోపాల్‌గౌడ్, సంగెపు సువర్ణ, పెండ్యాల గీత, ఇడికోజు నాగరాజు, పున్న సైదులు, ఇరిగి రామన్న, ఇరిగి రామకృష్ణ, గండూరి నగేష్, బొమ్మరగోని శ్రీను, జొర్రిగల వెంకన్న, గణపతి, రాపోలు జగదీష్, స్వామి, వెంకటేష్, దొంతరగోని గౌస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండానే

...ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

**చండూరు రూరల్,జనవరి30,ప్రభాతవార్త:**



ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండానే అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం చండూరు మండల పరిధిలోని నెర్మట గ్రామంలో నూతనంగా నిర్మించిన సిపిఎం పార్టీ దిమ్మె జెండా ఆవిష్కరణ సభలో ఆయన మాట్లాడుతూ దున్నేవాడిదే భూమి కావాలని పోరాడింది ఎర్రజెండానే అని అన్నారు. కేంద్రంలో బిజెపి మతోన్మాదం పేరుతో ప్రజలను రెచ్చగొడుతున్నారని, రాజ్యాంగాన్ని మోడీ ఖూనీ చేస్తున్నారన్నారు. ప్రజలకు ఉచిత వైద్యం ,సామాజిక న్యాయం ,అందరికీ సమానత్వం కావాలని ఎర్రజెండా పోరాడుతుందన్నారు. ఎన్నికలముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. విద్య, వైద్య వ్యాపారంగా మారాయన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం మాట్లాడుతూ ఈ గ్రామంలోని చుట్టుపక్కల గ్రామాలకు లింకు రోడ్లకు నిధులు మంజూరు చేయాలని, రోడ్డు బాగు చేయించాలన్నారు. అదే విదంగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించా లన్నారు. ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం నెర్మట గ్రామంలో 12 కుటుంబాలు సిపిఎం మాతృసంస్థలో చేరగా, వారికి స్వాగతం పలికి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, సిపిఎం మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మునుగోడు మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ, సిపిఎం నాయకులు అచ్చిన శ్రీనివాస్, కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య, కక్కునూరి నగేష్, కొత్తపల్లి నరసింహ, టేకులమెట్ల కృష్ణ, పడసబోయిన యాదగిరి, బుచ్చిరెడ్డి, అంతిరెడ్డి, ఈరటి వెంకటయ్య, బల్లెం స్వామి, నరసింహ, లక్ష్మమ్మ, యాదయ్య, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మికాంత్‌కు సన్మానం

**చండూరుగట్టుప్పల్:జనవరి30,ప్రభాతవార్త:** ఇటీవల టియుడబ్ల్యూజె 143 జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన పోలగోని లక్ష్మీకాంత్‌ను గురువారం స్థానిక తహసీల్దార్ రాములు, ఎస్ఐ గుత్తా వెంకట్‌రెడ్డి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జరిగిన జిల్లా కమిటి సమావేశంలో ఆయన ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఇడం గణేష్, సురిగి స్వామి, బేరి లింగస్వామి, చెరుపల్లి రమేష్‌నేత ,తదితరులు పాల్గొన్నారు.






# కుష్టువ్యాధి వ్యాప్తి,నివారణపై అవగాహన పెంచుకోవాలి



**చింతపల్లి,జనవరి30,ప్రభాతవార్త:** కుష్టువ్యాధి వ్యాప్తి, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ శ్రీదేవి తెలిపారు. కుష్టు వ్యాధి నివారణ పక్షోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలు కుష్టువ్యాధి నిర్మూలనపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వ్యాధి లక్షణాలతో బాధపడుతున్నవారు నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలని అన్నారు. మెరుగైన వైద్యం తీసుకుంటే వ్యాధి తొందరగా నయం అవుతుందని సూచించారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని గ్రామ పంచాయతీల్లో వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే చేస్తున్నట్లు తెలిపారు. కుష్టువ్యాధి నిర్మూలనకు జిల్లా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నేటి నుంచి ఫిబ్రవరి 13 వరకు అన్ని గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్పర్శలేని కణాలు ఉన్నవారు వెంటనే వైద్యాధికారులను సంప్రదించాలన్నారు. కుష్టువ్యాధిని ప్రారంభదశలోనే గుర్తించి నిర్మూలనకు ఉచితంగా మందులు పంపిణి చేస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరూ వైద్య సిబ్బందికి సహకరించి ,ఆరోగ్య సమస్యలు పరిష్కరించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి సిబ్బంది, పాఠశాల ఉపాద్యాయిని, ఉపాద్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాత్ముని ఆశయ సాధనకు కృషి

...ఆర్యవైశ్య సంఘం నాయకులు



**చింతపల్లి,జనవరి30,ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆర్యవైశ్య సంఘం నాయకులు అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం గాంధీజీ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పిచారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు పలువురు మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాధించు కున్నామన్నారు. సత్యం ,న్యాయం, ధర్మం, నిజాయితీగా విలువలతో జీవించాలని ,వ్యక్తిగత జీవితంలో అధికారిక విధులలో గాంధీజీ సూత్రాలు పాటించాలని సూచించారు. శాంతి అహింస ద్వారానే స్వాతంత్ర్యం సాధించుకున్నామని తెలిపారు. గాంధీజీ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గ్రామ అధ్యక్షులు తేరేటిపల్లి రాములు, ముచ్చర్ల యాదగిరి, వూరె కృష్ణయ్య, చెట్లపల్లి హరిప్రసాద్, వందనపు ఆంజనేయులు, కొక్కుల నారాయయ్య, వికె. శ్రీను, అగిరి రవి, తేరేటిపల్లి శ్రీను, వంగల రమేష్, కిషోర్, ఎల్లంకి అశోక్, ఖలేదు, పాల్గొన్నారు.

# పాఠశాలల్లో స్పర్శ్ లెప్రోసీ అవగాహన కార్యక్రమం

...పాల్గొన్న మండల వైద్యాధికారులు డాక్టర్ ఇశ్రత్ ఉన్నిస్సా, డాక్టర్ భవాని సాగర్

**నాంపల్లి,జనవరి30,ప్రభాతవార్త:** నాంపల్లి మండల కేంద్రంలోని హైస్కూల్‌తోపాటు కెజిబివీ స్కూల్లో గురువారం రోజు లెప్రోసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రజలకు లెప్రసీ అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల వైద్యాధికారులు డాక్టర్ ఇశ్రత్ ఉన్నిస్సా, డాక్టర్ భవాని సాగర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ ఏకానాథం, ఇతర వద్యై సిబ్బంది, ఉపాద్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అసమానతలు లేని సమాజం కోసం కృషి చేసిన కార్యదీక్షుడు కల్లూరి యాదగిరి

**యాదగిరి మరణం పార్టీకి, గ్రామానికి తీరనిలోటు**
**యాదగిరి సంతాప సభలో సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి.**

*నార్కట్‌పల్లి, జనవరి 30 ప్రభాతవార్త*

విద్యార్థి దశలో ఎత్తిన ఎర్రజెండాను కడవరకు దించకుండా అసమానతలు లేని సమాజం కోసం కృషి చేసిన కార్యదీక్షుడు కల్లూరి యాదగిరి అని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు. గురువారం నార్కట్ పల్లి మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో జరిగిన మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి సంతాప సభలో ఆయన పాల్గొని, యాదగిరి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి, సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి. రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ, పాలడుగు నాగార్జున, ప్రభావతి, జిట్ట నగేష్ తో కలిసి నివాళులు అర్పించారు. ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న అధ్యక్షతన జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ కల్లూరి యాదగిరి బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేసిన యాదగిరి సేవలు చిరస్మరణీయమన్నారు. దూరదృష్టితో అకుంఠిత దీక్షతో పనిచేసిన నాయకుడు కల్లూరి యాదగిరి అన్నారు. పకృతి నుంచి వచ్చిన సంపదను ప్రజలందరికీ దక్కాలని సంకల్పంతో కల్లూరి యాదగిరి పని చేశారన్నారు. ఎర్రజెండా పాలించే దేశాలలో బిచ్చగాళ్లు, చదువు రాని వాళ్ళు, నిరుద్యోగులు ఉండరని సోషలిస్టు దేశాలలో మాత్రమే సాధ్యమవుతుందన్నారు. నేడు సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేవలం దోపిడి వర్గం మాత్రమే సుఖంగా జీవిస్తున్నారు. వర్గాలకు వ్యతిరేకంగా పోరాటం చేసేది కేవలం ఎర్రజెండా మాత్రమే అన్నారు. కల్లూరి యాదగిరి అచంచల దృష్టితో పనిచేసిన నాయకులు, ఆయన హఠాత్ మరణం వారి కుటుంబానికి గ్రామానికి, సిపిఐఎం పార్టీకి తీరని లోటు అన్నారు. అయినప్పటికీ యాదగిరి చూపించిన మార్గంలో నడుచుకుంటూ ఆయన ఆశయ సాధన కోసం మనమందరం పంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యాదగిరి మరణం పట్ల పార్టీ రాష్ట్ర కమిటీ ప్రగాఢ సా న ం బ. ా తి తెలియజేస్తుందన్నారు.. యాదగిరి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ే ప ం ొ ్క న ా ్న ం ో ు.

ప్రపంచమంతా ఎర్రజెండా వైపు చూస్తుందని అసమానతలు పెరిగిపోయినచోట పోరాటాలు మొదలవుతాయని ప్రపంచంలో రైతులు కూలీలు ఎర్రజెండా వైపు వస్తున్నారని రానున్న కాలం ఎర్రజెండాదనీ చెప్పారు. మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి మాట్లాడుతూ ఫ్లోరిన్ భూతాన్ని తరిమికొట్టేందుకు ఇక్కడి ప్రాంత ప్రజలతో కలిసి పోరాడిన ఘనత కల్లూరి యాదగిరిది అన్నారు.




తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ ప్రాంత ప్రజల అవసరాల కోసం సమస్యల పరిష్కారం కోసం తాను ఎంపీటీసీగా పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు. కల్లూరి యాదగిరి మరణించే వయసు కాదని, తక్కువ వయసులోనే మరణించడం అందరిని దుఃఖించిందన్నారు. ఈ ప్రాంత సమస్యల పరిష్కారం కోసం 20 రోజులు జైలు జీవితం గడిపిన మహనీయులుకల్లూరు యాదగిరి అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం మనమందరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఐఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ ఎర్ర జెండా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి మెరుగైన సమాజం కోసం కల్లూరి యాదగిరి పనిచేశారని చెప్పారు. గ్రామంలో ఎన్ని దుర్మార్గాలు చేసిన వాటిని ఎదుర్కొని ఎర్రజెండా నిలిపే నిలిపిన చరిత్ర అన్నారు. ఎర్రజెండా ముద్దుబిడ్డగా చరిత్ర లో నిలిచిపోతారని పేర్కొన్నారు. కల్లూరి యాదగిరిని ఆశ్రయిస్తే తమ సమస్యల పరిష్కారం జరుగుతుందని ఈ చుట్టుపక్కల గ్రామాల వారు



కల్లూరి యాదగిరి ఇంటికి వచ్చిపోయే వారిని గుర్తు చేశారు. గ్రామ అభివృద్ధికి సిపిఐఎం అభివృద్ధికి కోసం ఆయన చాలా కలలు కన్నారు గ్రామంలో పార్టీ ఆఫీస్ కట్టాలని సుందరయ్య విగ్రహం పెట్టాలని చాలా సందర్భాల్లో పేర్కొన్నట్లు గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం మనమందరం పనిచేసే ఆయనకు నిజమైన నివాళులర్పిద్దాం అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అచంచలమైన విశ్వాసంతో పార్టీ కోసం పనిచేసిన లక్షణం కల్లూరి యాదగిరి కుండేదని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కార్యకర్తగా నాయకునిగా ప్రజలకు సేవలు అందించారన్నారు. రాజకీయంగా ఇతర పార్టీ నాయకులతో ప్రతి ఒక్కరితో పార్టీలకతీతంగా పనిచేశారని రాజకీయంగా పార్టీకి గానీ ఆయన వ్యక్తిగత జీవితాన్ని గాని ఎలాంటి మచ్చ లేకుండా జీవనం సాగించిన ఘనత, ఎక్కడ కూడా అవినీతికి పాల్పడినట్లు రాకుండా ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయులని చెప్పారు. అనంతరం ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారి ఐలయ్య మాజీ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పామనుగుండ్ల అచ్చాలు, మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, మాజీ కార్యదర్శులు చెరుకు పెద్దులు, భూపాల్ రెడ్డి, అనంతరెడ్డి, కొండూరు శంకర్, నారాయణ రెడ్డి, చిరుమర్తి యాదయ్య,, చింత ప్రమీల, దూదిమెట్ల సత్తయ్య, రాధారపు విజయలక్ష్మి, పుల్లెంల మంగమ్మ, కుమ్మరిశంకర్, దండు రవి, కల్లూరి యాదగిరి కుటుంబ సభ్యులు భార్య యాదమ్మ, కుమారుడు సుందరయ్య, కూతురు అరుణ అల్లుడు రఘురాం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం సిపిఐఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు కల్లూరు యాదగిరి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికిపూలమాలలువేసి నివాళులర్పించారు.

# గంజాయి కేసులో నిందితునికి ఆరు నెలల జైలు శిక్ష

**కట్టంగూర్, జనవరి 30, ప్రభాతవార్త** అక్రమంగా గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన నిందితునికి ఆరు నెలల కఠిన కారాగార శిక్ష విధిస్తూ నకిరేకల్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ షేక్ ఆరిఫ్ గురువారం తీర్పునిచ్చినట్లు కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్ తెలిపారు. ఈ కోర్టు తీర్పునకు సంబంధించి ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన పోలవరపు నాగ దుర్గాప్రసాద్ కూలి పనులు చేస్తూ జీవనం సాగించడంతోపాటు గంజాయి అక్రమ వ్యాపారం చేస్తుండేవాడు. గత ఎడాది ఆగస్టు 29వ తేదీన సాయంత్రం నాలుగు గంటల సమయంలో కట్టంగూర్ లోని నలగొండ క్రాస్ రోడ్డు వద్ద అప్పటి ఎస్సై ఎన్.శ్రీను ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో హైదరాబాద్ వైపు వెళ్తున్న మోటార్ సైకిల్ పై వెళుతున్న వ్యక్తిని ఆపి అతని వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా 300 గ్రాముల నిషేధిత గంజాయితోపాటు 15 తులాల బంగారు ఆభరణాలు కనిపించాయి. అతనిని అదుపులోకి తీసుకునేందుకు యత్నించగా ఉదయ్ అనే కానిస్టేబుల్ చేయి గాయపరచి పారిపోయేందుకు యత్నించగా మిగతా సిబ్బంది పీసి దుర్గా ప్రసాద్ ఇంకొందరు సిబ్బంది వెంబడించి పట్టుకోగా నిందితున్ని నాగ దుర్గాప్రసాద్ గా గుర్తించినట్లు తెలిపారు. దీంతో స్థానిక పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 143 /2024 గా ఎన్ డి పి సి యాక్ట్ 8(), పోలీసు విధులు ఆటంకపరచినందుకు సెక్షన్ 121(1), దాచి ఉంచినందుకుగాను 317(2) బిన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి కేసు నమోదు చేసి నకిరేకల్ గ్రామీణ సీఐ కొండల్ రెడ్డి పరిశోధన చేసి అభియోగ పత్రాన్ని దాఖలు చేశారు. ఇట్టి కేసును విచారించిన నకిరేకల్ మెజిస్ట్రేట్ నేరం రుజువు కావడంతో నిందితునికి ఆరు నెలల కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు విలువరించినట్లు చెప్పారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున ఏపీపిఓ కె.విజయ వాదించారు.

# ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**చిట్యాల రూరల్, జనవరి 30, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులు అవుతున్నా ప్రజలను మోసం చేస్తు ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీల అమలులో విఫలమయ్యిందని నల్గొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ



చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, నార్కట్ పల్లి మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలను నేరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు గురువారం చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులోని మహాత్మాగాంధీ గుడిలో గాంధీ విగ్రహానికి ఆపార్టీ నాయకులతో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రేస్ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి అధికారంలోకి రాగానే తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రేస్ పాలన కోతల పాలన, ఎదురుచూపుల పాలనగా మిగిలిందన్నారు. రైతు కూలీలు 12 వేలకు, మహిళలు రూ. 2500లకు, దివ్యాంగులు 6వేలకు, రైతులు రైతుబంధు, రైతుబీమా కోసం, పెళ్ళైన ఆడబిడ్డలు తులం బంగారం ఎప్పుడోస్తాయని ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. 6గ్యారెంటీలు, 420 హామీలు పూర్తిస్థాయిలో అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణ, మాజీ ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య నాయకులు కొత్త నర్సింహా, రవి చంద్ర, రామలింగయ్య, జానీ తదితరులు పాల్గొన్నారు.




# అంకితభావంతో పని చేస్తే గుర్తింపుజిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి

*చిట్యాల రూరల్, జనవరి 30, ప్రభాతవార్త :*



ప్రభుత్వ ఉద్యోగులు అంకిత భావంతో పని చేస్తే సమాజంలో తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందని జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. చిట్యాల మండలం పేరేపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో గత కొన్నేళ్లుగా ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న గుర్రం సులోచన ఉద్యోగ విరమణ సందర్భంగా గురువారం ఆపాఠశాలలో ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన వీడ్కోలు సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రధానోపాధ్యాయురాలు సులోచన దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపిక అందించారు. ఈసందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ సమాజంలో భావితరాలను తయారు చేసే ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని అన్నారు. అంకితభావంతో నాలుగు దశాబ్దాలకు పైగా సులోచన విద్యారంగానికి అందించిన సేవలను కొనియాడారు. కుటుంబ సభ్యులతో కలిసి శేష జీవితం ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు చెరుకు పాండు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీసీఈబీ కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్, ఫైనాన్స్ అండ్ అకౌంట్ ఆఫీసర్ చొల్లేటి యోగేంద్రనాథ్, చిట్యాల మండల విద్యాధికారి పానుగోతు సైదానాయక్, కట్టంగూరు, కనగల్ మండల విద్యాధికారులు అంబటి అంజయ్య, వి. పద్మ, విశ్రాంత డైట్ లెక్చరర్ శ్రీనివాస్ రెడ్డి, నర్సిరెడ్డి, గుండ్రాంపల్లి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఏ. వెంకట్ రెడ్డి, కుకుడాల గోవర్ధన్, పగిడిపాటి నరసింహ, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బడుగు అరుణ, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు కె. సుధాకర్ రెడ్డి, టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు యేషమల్ల నాగయ్య, పున్న రవీందర్, కాలం అనంతరెడ్డి, జయారపు రమేష్, చంద్రారెడ్డి, సైదులు డా. సాగర్ల సత్తయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ రజిత, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# గోగు పార్వతమ్మ కుటుంబానికి ప్రసన్న రాజ్ ఆర్థిక సహాయం

**కట్టంగూర్, జనవరి 30, ప్రభాతవార్త** కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన గోగు పార్వతమ్మ ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం ఆమె కుటుంబాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లగాటి ప్రసన్న రాజ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం రూ.5వేల ఆర్థిక సహాయం అందజేసి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ప్రసన్న రాజ్ వెంట మండల పార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, కట్టంగూర్ మాజీ పిఎసియస్ చైర్మన్ నూక సైదులు, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చల్లా కృష్ణారెడ్డి, మండల నాయకులు మేకల రమేష్, ముప్పిడి యాదయ్య, పెద్దమాల బోల్లేద్దు నర్సింహా, ఎనమల్ల లింగయ్య, బోల్లేద్దు ఇస్తరి, గోగు బాలసైదులు, ఎనమల్ల శ్రీకాంత్, చంద్రయ్య, గోగు యల్లయ్య, యాదయ్య, మేకల ప్రశాంత్, విష్ణు, మరియమ్మ, బిక్షమమ్మ, కళమ్మ, జ్యోతి పాల్గొన్నారు.



# అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారం చేపట్టి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది

ఓ మహాత్మా మీరు మళ్లీ పుట్టాలి
గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇస్తూ నిరసన వ్యక్తం చేసిన
గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి,
రమావత్ రవీంద్ర కుమార్





**దేవరకొండ, జనవరి 30, ప్రభాతవార్త:** అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారం చేపట్టి తీరా గెలిచాక ఇచ్చిన 420 హామీలు పూర్తి చేయకుండా తుంగలో తొక్కిందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, బీ ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ విమర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు దేవరకొండ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు మరిచిందని గాంధీ విగ్రహానికి పూల మాలలతో నివాళులు అర్పించి ఇచ్చిన 420 హామీల వినతి పత్రాన్ని అందజేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం విలేకరులతో వారు మాట్లాడుతూ ఓ మహాత్మా మీరు మళ్లీ పుట్టాలి ఎందుకంటే ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులు గడుస్తున్నా 420 హామీలు ప్రజలకు ఇచ్చి ఏ ఒక్క హామీ కూడా సరిగ్గా కాంగ్రెస్ పార్టీ నెరవేర్చలేదని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. 6 గ్యారంటీలు అమలు చేయకుండా ప్రశ్నించే గొంతుకలపై ఉక్కు పాదం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రజల తరఫున పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెడుతున్నారని విమర్శించారు. ఎన్ని కేసులు పెట్టిన పేదల కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని స్పష్టం చేశారు. పరిపాలనపై ఎలాంటి అవగాహన లేకుండా ఇష్టానుసారంగా పరిపాలిస్తున్నారని ,ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఓ మహాత్మా మీరైనా ప్రభుత్వానికి సద్ది చెప్పి ప్రజలను ఇబ్బంది పెట్టొద్దని ఇచ్చిన హామీలు తప్పకుండా నెరవేర్చాలని ఈ ప్రభుత్వానికి మీ ద్వారా విన్నవించుకుంటున్నాము అని తెలిపారు. గాంధీల పేరు పెట్టుకున్న సోనియాగాంధీ ,రాహుల్ గాంధీ ,ప్రియాంక గాంధీ తో సహా ప్రతి ఒక్కరు ఎన్నికల సమయంలో తెలంగాణకు వచ్చి ప్రజలకు మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారం తీసుకొని ఇప్పుడు పత్త లేకుండా పోయారని మండిపడ్డారు. మహాత్మ గాంధీ వెలుగులో కేసీఆర్ తెలంగాణను సాధించాడని పేర్కొన్నారు. భారత దేశంలో అహింస జరిగి దేశానికి ఎలా స్వతంత్రం వచ్చిందో మళ్లీ గాంధీ మార్గాన్ని ఎంచుకొని గాంధీ మార్గమే శ్రీరామరక్ష అని అన్నారు. దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ నాశనం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీల పేర్లు చెప్పుకుంటున్న డూప్లికేట్ గాంధీ లకు కలలకు వచ్చినా తెలంగాణ వైపు చూడమని చెప్పి తెలంగాణలో ఇచ్చిన 420 హామీలను చదువుకొని అమలు చేయడానికి ఆదేశాలు ఇవ్వమని చెప్పాలని మహాత్మ గాంధీని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# సీఎం రేవంత్‌ను కలిసిన ఎంపీ రఘువీర్..

పెద్దగట్టు జాతరకు నిధులు కేటాయించాలని వినతి..
యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని అధికారులను
ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి..



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 30** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నిర్వహించే పెద్దగట్టు(గొల్లగట్టు) జాతరకు భారీగా నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డిని నల్లగొండ ఎంపీ రఘువీర్ రెడ్డి కోరారు. గురువారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి ఈ మేరకు విన్నవించారు. స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి ఫిబ్రవరి 16 నుంచి పెద్దగట్టు జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో ఏర్పాట్లకు కావాల్సిన నిధుల ప్రణాళికలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జాతరకు దేశవ్యాప్తంగా భారీగా భక్తజనం తరలిరానున్న నేపథ్యంలో మౌలిక వసతులు, విద్యుత్ సౌకర్యం, తాగునీరు తదితర ఏర్పాట్లు చేయ నున్నారు. గత ప్రభుత్వాల హయాం లో తాత్కాలిక ఏర్పాట్లు చేసి చేతులు దులుపుకుంటున్నారు. కానీ ఈసారి శాశ్వత ప్రాతిపదికన పనులు చేయాలని సూచించారు. అవసరమైన చోట సీసీ రోడ్లు వేయాలని తెలిపారు. ఎంపీ రఘువీర్ రెడ్డి కి యాదవ సంఘం నాయకులు, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొని రాజారామ్ రమేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పెద్దగట్టు జాతరకు సౌకర్యాలు కల్పించేలా నిధులు విడుదల చేయాలని ఎంపీ గారిని కోరుతూ వినతి పత్రం సమర్పించడంతో వెంటనే సీఎం రేవంత్ రెడ్డిని కలిసి పెద్దగట్టు జాతర కు నిధులు విడుదల చేయాలని కోరారు. స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే అధికారులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని నిధులు వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు..

# గాంధీ మార్గం అనుసరణీయం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**చిట్యాల రూరల్, జనవరి 30, ప్రభాతవార్త :**
గాంధీజీ చూపిన మార్గం అనుసరణీయమని, ఆయన ఆశయ సాధనకు నేటి యువత పాటుపడాలని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా చిట్యాల మండలం పెద్దకాపర్తి శివారులోని గాంధీగుడిలో గురువారం నిర్వహించిన కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయంలో మహాత్మా గాంధీని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు. శాలువాలతో సన్మానించి, జ్ఞాపిక అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన గాంధీ సంస్మరణ సభలో ఆయన మాట్లాడుతూ రాజకీయ నాయకులు నిస్వార్ధంగా ప్రజాసేవ చేయాలి కాని ప్రస్తుతం రాజకీయాలు డబ్బుమయంగా మారిపోయాయని అందుకే మూడు సార్లు ఎంపీగా పనిచేసినప్పటికీ తాను ప్రత్యక్ష రాజకీయాలలో నెగ్గకు రాలేమోనని శాసనమండలి సభ్యుడిగా ఎన్నికయ్యానన్నారు. ప్రస్తుత రాజకీయాలను, సమాజాన్ని మార్చాలంటే మరోసారి మహాత్మ గాంధీ పుట్టాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామాలు అభివృద్ధి చెందడంతోనే దేశం అభివృద్ధి జరుగుతుందని చెప్పే ఆయన సంకల్పం గొప్పదని పేర్కొన్నారు. గాంధీజీ సూచించిన సత్యం, అహింస మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాంధీగుడి ట్రస్ట్ చైర్మన్ భూపాల్ రెడ్డి, ఐఆర్ఎస్ విశ్రాంత అధికారులు పీవీ రావు, జగదీష్ బాబు, సంక వెంకటేశ్వర్లు, విశ్రాంత జిల్లా విద్యాధికారి శివార్చక విజయ్ కుమార్, ఆల్ ఇండియా రేడియో విశ్రాంత డైరెక్టర్ నాగనూరి వేణుగోపాల్, గోపాల గాంధీబాబా, మాజీ సర్పంచ్ కందిమల్ల శిశుపాల్ రెడ్డి, గుత్తా యువసేనా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి నాయకులు పల్లపు బుద్ధుడు, కోనేటి యాదగిరి, నీలకంఠం లింగస్వామి, జనపాల శ్రీను, చేకూరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.






# నల్లగొండ వార్త

## రెయిన్బో పాఠశాలలో మోడల్ ట్రాఫిక్ పార్క్

**కొండమల్లేపల్లి, జనవరి 30 ప్రభాతవార్త :**



కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్ లో గల రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు మోడల్ ట్రాఫిక్ పార్క్ ను ఏర్పాటు చేసి రోడ్డు నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని చెబుతూ విద్యార్థినీ విద్యార్థులు రోడ్డుపైన ఉండే గుర్తులను నిబంధనలను, అతివేగం వలన ఎదుర్కొనే ప్రమాదా లను వాటిని నివారించాలంటే మనం పాటించాల్సిన ముఖ్యమైన నియమాలను డ్రామా మరియు నృత్యాల ద్వారా చూపించడం జరిగింది. ట్రాఫిక్ లో ఉన్నప్పుడు పాటించాల్సిన జాగ్రత్త్ లను చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం .ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రతి గంటకు 20 మంది రోడ్డు ప్రమాదంలో చనిపోతున్నారని పోలీసులున్న లేకున్నా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. తద్వారానే ప్రమాదాలను నివారించవచ్చు అని చెప్పారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఫర్హీన్ సుల్తానా, బాలయ్య, యశ్వంత్, నాగమణి, విజయలక్ష్మి, సంధ్య, ధనమ్మ, శైలజ ,మాధవి ,సువర్ణ, ఉమామహేశ్వరి, శోభ రాణి, ధనలక్ష్మి ,నికిత, సరస్వతి, రాధిక, సుజాత, సుష్మ, శైలజ ,కళ్యాణి, శోభారాణి, కీర్తి చందన, స్వాతి, అనంతలక్ష్మి, శ్రీలత ,సరిత ,లలిత, డాన్స్ మాస్టర్ చిన్న తదితరులు పాల్గొన్నారు

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**కొండమల్లేపల్లి, జనవరి 30 ప్రభాతవార్త :**
కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని పశువుల సంత క్రీడా స్థలంలో ఎస్ పి ఎల్ ఆర్గనైజర్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కొండమల్లేపల్లి ప్రీమియర్ లీగ్ సీజన్ 1మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం పెంపొందించడమే కాక యువకుల మధ్య స్నేహసురాగాలు, గౌరవాన్ని పెంచుతాయన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచి స్నేహ పూర్వకంగా ఆడుకోవాలని గెలిచినవారు ఓడిన వారిని హేళన చేయకుండా స్నేహ పూర్వకంగా క్రీడా స్ఫూర్తితో మెలగాలన్నారు. క్రీడా నిర్వాహకులు క్రీడాకారులకు సహకరించాలని సూచించారు. ప్రథమ బహుమతి 51, 116, ద్వితీయ బహుమతి 31,116, తృతీయ బహుమతి 15,116, నాలుగో బహుమతి 11,116 లుగా ప్రకటించారు. జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఎస్ పి ఎల్ ఆర్గనైజర్స్ గా సంగెపు మురళి, నరసింహా చారి, రాజు, ప్రభు, నవీన్, రాము వ్యవహరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, పవన్ కుమార్ నరందాస్, ఇస్లావత్ అభిషేక్ నాయక్, వంగ సురేష్ యాదవ్, విప్పలపల్లి జితేందర్ యాదవ్, మంగ్యా నాయక్, ఎలిమినేటి సాయి, సురేందర్ రెడ్డి, ఇస్లావత్ సురేష్, గుమ్మడవెల్లి జనార్ధన్, కెఎల్ఆర్, కూన భానుచందర్, యేకుల సురేష్, వివిధ ప్రాంతాల క్రికెట్ టీమ్స్, యువకులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## అమరుల త్యాగాలతోనే స్వాతంత్ర్య ఫలాలు

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)

నాటి అమరుల త్యాగాలే నేడు మనం అనుభవిస్తున్న స్వతంత్ర ఫలాలు అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా అమరవీరుల దినోత్సవం లో పాల్గొని అమరవీరులను స్మరించుకుంటూ 2 నిముషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమం లో, స్వాతంత్రం వచ్చిన తర్వాత కాపాడుకోవటానికి ఎందరో మహనీయులు సత్యాగ్రహమే ఆయుధంగా, అహింస మార్గంలో పోరాడి అద్భుతమైన సాహసం, ధైర్యాన్ని చూపుతూ ప్రాణం పోయిన లెక్క చేయకుండా దేశానికి స్వాతంత్ర్యమే ముఖ్యమని భారత జాతికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యలు అందించారని వారి త్యాగాలను నేడు



గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పించటమే కాకుండా అమరులను స్ఫూర్తి గా తీసుకొని శాంతియుతంగా, అహింసా మార్గం లో దేశానికి, ప్రజలకి సేవ చేసేందుకు ముందుకు నడవాలని కలెక్టర్ అధికారులకి సూచించారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఓ పి డి వి వి అప్పారావు, హౌజింగ్ ఈ ఈ ధర్మారెడ్డి, డి పి ఓ నారాయణ రెడ్డి, డి ఈ ఓ అశోక్, డి డబ్ల్యూ ఓ నరసింహారావు, ఎంపిడిఓ లు, ఎం పి ఓ లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన

మోతె.. జనవరి 30 (ప్రభాతవార్త)



మండలంలోని సూర్యాపేట ఖమ్మం జాతీయ రహదారి 365 బిబి నుండి తుమ్మలపల్లి గ్రామానికి వెళ్లే బిటి రోడ్డు నిర్మాణానికి గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు నంద్యాల అరుణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## మహా శివరాత్రి మేళ్లచెరువు జాతరకు, ఆలయ అభివృద్ధికి రూ.కోటి నిధులు

### - మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

మేళ్లచెరువు జనవరి 30 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో మహా శివరాత్రి కళ్యాణ మహోత్సవములు, బ్రహ్మోత్సవాల తిరునాళ్ల జాతరలో పాల్గొనే లక్షలాది మంది భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు



చేయడం కోసం మరియు ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి రూ.కోటి నిధులను మంజూరు చేసినట్లుగా గురువారం మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ నిధులు జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ఉపయోగించడం జరుగు తుందని మంత్రి తెలిపారు. రూ.కోటి నిధులు మంజూరు చేసిన సందర్భంగా ఆలయ ధర్మకర్తల కమిటీ, గ్రామపెద్దలు, భక్తులంతా మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ పాల్ రెడ్డినిగెలిపించి ఉపాధ్యాయులు రక్షణ కల్పించుకోండి

..నేరేడుచర్ల జనవరి 30 (ప్రభాత వార్త

వరంగల్ ఖమ్మం నల్లగొండ ఎమ్ ఎల్ సి ఎన్నికల్లో పి.ఆర్.టి.యు టీఎస్ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డిని గెలిపించుకొని ఉపాధ్యాయులకు రక్షణ కల్పించుకోవాలని మాజీ ఎమ్మెల్సీ, మాజీ రాష్ట్ర పిఆర్ టి యుఅధ్యక్షుడు మోహన్ రెడ్డి అన్నారు, ఆయన గురువారం నేరేడుచర్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీపాల్ రెడ్డి ఆల్ ఇండియా టీచర్స్ ఫెడరేషన్ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేస్తూ పలు దేశాల్లో భారతీయ విద్యా విధానం గురించి అవగాహన కల్పించారని పేర్కొన్నారు, ఆయన గెలుపుతో ఉపాధ్యాయులకు మంచి పిఆర్ సి తో పాటు ఐదు డీఏలు మెడికల్ బిల్స్ ఏకీకృత సర్వీస్ రూల్ అందరికీ నచ్చే విధంగా అమలు చేయిస్తారని వివరించారు, గత సెప్టెంబర్ లో ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు కల్పించకపోతే రాజీనామా చేస్తానని హెచ్చరించి సాధించిన ఘనత శ్రీపాల్ రెడ్డిదేనని తెలిపారు, తెలంగాణ రాష్ట్రంలో మొదటి పి ఆర్ సి 30 ఫిట్మెంట్ ఇప్పించడంలో శ్రీపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారనిఅన్నారు, ఉపాధ్యాయుల కొరకే ఏర్పడి రాజకీయ నీడలేని సంఘం పి ఆర్ టి యు అని అన్నారు, గతంలో ఎలాంటి సౌకర్యాలు లేని పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఉపాధ్యాయులకు వర్తించే సౌకర్యాలని కల్పించినట్లు తెలిపారు, 1998 సంవత్సరంలో ఉపాధ్యాయుల బదిలీలు కౌన్సిలింగ్ విధానాన్ని అమలుపరిచి రాజకీయ జోక్యం అవినీతి బంధుప్రీతికి అవకాశం లేకుండా చేశానని వివరించారు, ఆరు పిఆర్ సి లలో కీలకంగా వ్యవహరించినట్లు తెలిపారు, ఈ సమావేశంలో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర మాజీ అసోసియేట్ అధ్యక్షులు ఒరుగంటి రవి, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, గుండ్రెడ్డి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం ముందంజలో ఉంది

...ప్రభుత్వ విప్ ఆలేరు జనవరి 30 ప్రభాతవార్త ఉద్యోగాల కల్పనలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముందంజలో ఉందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం ఆలేరు పట్టణం డిగ్రీ కళాశాలలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రపంచంలో అన్ని దేశాలకెల్లా ఎక్కువ మంది యువత భారత దేశంలో ఉందన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఒక ఏడాదిలోనే 55 ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించిన ఘనత రేవంత్ సర్కారే అని, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 15 కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళాలో ఏర్పాటు చేయడం అభినందనీయమని,. ప్రభుత్వం నుండి అన్ని సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ముఖ్యంగా ఆలేరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వారి కళాశాల గురించి తెలిపిన సమస్యల్లో బస్సు సౌకర్యం, అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజారామ్, డాక్టర్ రవీందర్, డాక్టర్ సౌజన్య, వెంకటేశ్వర్లు, జానయ్య, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మదర్ డైరీ చైర్మన్



గుడిపాటి మధుసూదన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈసారపు యాదగిరి గౌడ్, మాజీ కౌన్సిలర్ గుత్తా శమంతక రెడ్డి, ఆలేటి అనిల్, పోరాళ్ల సతీష్, మన్నే సంతోష్, ఉట్కూరి సురేష్ గౌడ్, వల్లపు ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ స్ఫూర్తి సందేశాలను భావి తరాలకు అందించాలి

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, జనవరి 30 (ప్రభాతవార్త



జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యోద్యమానికి నాయకత్వం వహించి సత్యంశాంతి అహింస మార్గాలు అచరించిన మహనీయుడు గాంధీ అని కొనియాడారు. గాంధీ స్ఫూర్తిసందేశాలను భావి తరాలకు అందించడం మన బాధ్యత అన్నారు. గాంధీజీ జన్మదినం అక్టోబర్ 2న ప్రపంచ వ్యాప్తంగాఅంతర్జాతీయ అహింసా దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, పట్టణఅధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులుచిరుమర్రి కృష్ణయ్య, దైద సంజీవరెడ్డి, మహబూబ్‌అలీ, దీరావత్ స్కైలాబ్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు అజారోద్దీన్, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, రామకృష్ణ, రవినాయక్, నాయకులు కందుల నర్సింహ్మారెడ్డి, ఉబ్బపల్లి కాశయ్య, ఆరీఫ్, వెంకట్‌రెడ్డి, నాగునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ బోర్డు నిర్ణయాలను వ్యతిరేకిస్తూ వినతి

భువనగిరి రూరల్ జనవరి 30 (ప్రభాతవార్త

:తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు తీసుకున్న నిర్ణయాల పట్ల తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాల అధికార ప్రతినిధి సింగబోయిన మల్లేశం అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం నిర్వహించిన రాష్ట్ర కమిటీ సర్వ సభ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలోని విద్యాధికారులకు వినతి పత్రాలు సమర్పించాలానే ఆదేశాల మేరకు గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇంటర్ బోర్డు పరీక్షల సమయంలో 15 రోజుల ముందు ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటును వ్యతిరేకిస్తున్నామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ముందస్తుగా ఇలాంటి ఏర్పాట్లు చేస్తే స్వాగతిస్తామని అన్నారు. ఇలా ముందస్తు కెమెరాల ఏర్పాటుతో విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి లోనై అవకాశాలు ఉన్నాయని, ఈ విషయంలో ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ స్పందించి ఈ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు జూనియర్ కళాశాలలు ప్రాక్టికల్, థియరీ సెంటర్లకు అనుమతులను నిరాకరిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యదర్శి బత్తుల శంకర్, జాయింట్ సెక్రటరీ మదిర మల్లేశం, దరిపల్లి ప్రవీణ్, జంగయ్య, శ్రీనివాస్, శ్రీనివాస్, మల్లేశం, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించిన బిఆర్ఎస్ నాయకులు



రామన్నపేట, జనవరి 30 (ప్రభాతవార్త


కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులైనా వారు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, వారిచ్చిన మోసపూరిత హామీలను నెరవేర్చే విధంగా మనసు మారాలని కోరుతూ గురువారం మండల టిఆర్ఎస్ నాయకులు పాత బస్టాండ్ లోని గాంధీ విగ్రహానికి వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి సాల్వేరు అశోక్ లు మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 420 హామీలను వంద రోజులలోఅమలు చేస్తామని చెప్పి మాట తప్పినట్లు ప్రజలు గ్రహించారని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా చూడాలని మహాత్మా గాంధీ నీ కోరినట్లు తెలిపారు. రాము బాలగోని శివ బొడ్డు అన్నయ్య ఆవుల శ్రీధర్ జాల అమరేందర్ రెడ్డి బొడ్డుపల్లి రాజు మధ్యపురి పద్మయ్య నల్ల సైదులు లవణం ఉపేందర్ ఎండి మోసాబ్ కొండగడప చింటూ ఎండి అంజాద్ కుక్కు సాయి, సంపత్, కల్లెం స్వామి వంగాల బాబు రేముడాల వెంకన్న మేడమైన నరేష్ కరమైన శీను నోముల పెద్ద శంకర్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం లేదు..పోలీస్ రాజ్యమే నడుస్తుంది

### -ఉమ్మడి నల్లగొండ స్థానిక ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి

*మిర్యాలగూడ, జనవరి 30 ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన, ప్రజా ప్రభుత్వం అంటూ ప్రజలనుమభ్యపెడుతూ ప్రజా సమస్యలపై ప్రశ్నించిన ప్రతిపక్షాల గొంతునొక్కొందుకు పోలీసులను వినియోగించుకొని అక్రమ కేసులుపెడుతున్నారని ఉమ్మడి నల్లగొండ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి అన్నారు. బారాస కార్యనిర్వాహక అధ్యక్షులు కేటిఅర్‌పిలుపు మేరకు మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అదేశాల మేరకు బారాస శ్రేణులుపార్టీ కార్యాలయం నుండి మహాత్మాగాంధీ విగ్రహం వరకు భారీగా తరలివచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలఅమలు కొరకు గురువారం మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని 420 రోజులు కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత పాలన నిరసిస్తూ అయన విగ్రహానికి వినతిత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వంవిఫలమైందని, రాష్ట్రంలోని నిరంకుశ పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మంచి బుద్ధి ప్రసాదించాలని వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతుబంధు అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్లు



చిట్టిబాబునాయక్, బైరం సంపత్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, రంగారెడ్డి, పున్నాటి లక్ష్మినారాయణ, చౌగాని బిక్షంగౌడ్, గంగుల బిక్షంయాదవ్, చిర్ర మల్లయ్యయాదవ్, పిసికె ప్రసాద్, బారెడ్డి అశోక్‌రెడ్డి, పాలుట్ల బాబయ్య, ఎండి షోయబ్, తుమ్మలపల్లి ఫణికుమార్, సాధినేని శ్రీనివాస్‌రావు, మాజీద్, అయిల వెంకన్న, పట్టణ అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా ఈ ప్రభుత్వానికి మంచి బుద్ధిని ప్రసాదించు

*. త్రిపురారం. ప్రభాతవార్త:*



అమలు కు సాధ్యం కానీ అసంబద్ధమైన హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలులో విఫలమైందని బారాస మాజీ మండల అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి అన్నారు. గురువారం పార్టీ కార్యనిర్వాక అధ్యక్షులు కేటీఆర్ పిలుపుమేరకు పార్టీ సాగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ నోముల భగత్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులు పూర్తి అయిన సందర్భంగా 420 హామీలలో విఫలమైన నందున మండల ప్రధాన కేంద్రంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 420 రోజుల్లో 4వ వంతు కూడా ఉద్యోగాలు భర్తీ చేయలేదని, అదేవిధంగా 412 మంది రైతులు 100 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కలుషిత, కల్తీ ఆహారం తో 55 మంది విద్యార్థులు చనిపోయారని అసలు మహాత్మా గాంధీ పేరుతో ఓట్లు వేయించుకున్న గాంధీలు హామీల అమలులో విఫలమయ్యారన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్న ప్రభుత్వం రైతు రుణమాఫీ,రైతు భరోసా తదితర హామీలను అమలు చేయడంలో చేతులెత్తేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ వైస్ చైర్మన్ గుండె బో యిన వెంకన్న, ఏఎంసీ మాజీ చైర్మన్ కామెర్ల జానయ్య, శ్యాంసుందర్ రెడ్డి, మడుపు వెంకటేశ్వర్లు, మజ్జిగపు వెంకటరెడ్డి, కృష్ణ, కలకొండ వెంకటేశ్వర్లు,శ్రీనివాస్ రెడ్డి, జంగిలి శీను,యాదయ్య తదితరులున్నారు.

## సౌర కేంద్ర ఏర్పాటు స్థల పరిశీలన.

*త్రిపురారం. ప్రభాతవార్త:*

భవిష్యత్తులో పెరుగుతున్న విద్యుత్ అవసరాల దృష్ట్యా అందుకు అనుగుణంగా డిమాండ్ మేరకు సరఫరా ఉండాలనే ఉద్దేశంతో జల విద్యుత్ తో పాటు సౌర విద్యుత్ అవసరమని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎడవల్లి శేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని మాటూరు, నీలాయి గూడెం విద్యుత్ ఉపకేంద్రాల కుసౌ ర విద్యుత్ ఉత్పాదన అనుసంధాన కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని రాగడప రెవిన్యూ గ్రామశి వారులో గల బ్లాక్ నెంబర్ 67 లోని అటవీ భూమి సుమారు 8 ఎకరాల కేటాయించేందుకు అందిన ప్రతిపాదనల మేరకు ఆయన ఈ మేరకు సౌ ర విద్యుత్ డిఎం పాండురంగారావుతో కలిసి పరిశీలన చేశారు. పారి శ్రామికంగా మహిళలకు ఆర్థిక స్వయం సమృద్ధి సాధన లక్ష్యంగాస్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండలములోని పెద్ద దేవు లపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 7 లో సుమారు 4 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న సవర విద్యుత్ కేంద్ర స్థల పరిశీలన చేశారు. ఆయన వెంట ఏపిఎం. ఎస్. అశోక్ కుమార్, ఆర్ ఐ లు గుండెబోయిన సైదులు యాదవ్, సంతోష, సీసీలు దేవ్ సింగ్,



హేమ నాయక్, గ్రామ సమాఖ్య అధ్యక్షులు తదితరులున్నారు.

# మండలానికి మూడు సోలార్ ప్లాట్లు మంజూరు

*వేములపల్లి, జనవరి 30: ప్రభాతవార్త*

డిర్ డి ఎ పిడి రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంత మహిళలను అభివృద్ధిలోకి తేవాలని ఉద్దేశంతో మహిళలకు సోలార్ ప్లాంట్ లు ఇచ్చి అభివృద్ధిలోకి తీసుకురావాలని ఉద్దేశంతో వేములపల్లి మండలానికి మూడు సోలార్ ప్లాంట్ లు మంజూరు చేసింది. అట్టి సోలార్ ప్లాంటును, బుగ్గ బాయ్ గూడెం , ముండ్లపాడు, లక్ష్మీదేవి గూడెం లోని గ్రామాల్లో ముంజలు చేసి, ఆయా గ్రామాల్లో ప్రభుత్వ భూమి ఉన్నదా లేదఅని స్థానిక స్థాయి తహసిల్దార్ పుష్పలత ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమిని గుర్తించడానికి డిఆర్డిఏ పిడి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. ఈ పర్వేషన్లో భాగంగా ముళ్లపాడు గ్రామంలో 220 సర్వే నెంబర్లు, బుద్దుబాయ్ గూడెం గ్రామంలో 170 సర్వే నెంబర్లు లక్ష్మీదేవి గుడిలో 598 అను సర్వే నెంబర్లు ప్రభుత్వ ఉన్నట్టుగా గుర్తించారు. ఒక గ్రామంలో మహిళా సంఘాలకు సోలార్ ప్లాంట్ మంజూరు చేయాలంటే సుమారుగా నాలుగు ఎకరాల భూమి అవసరం ఉంటుంది. తక్షణమే ఇట్టి భూములను సర్వే చేయించి గ్రామీణ ప్రాంత మహిళలకు సోలార్ ప్లాంట్ మంజూరు చేయించి మహిళలను అభివృద్ధిలోకి తీసుకురావాలని ప్రభుత్వం సూచిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ పుష్పలత, వెలుగు ఏపీఎం నరసింహ, సి సి గోపి తదితరులు పాల్గొన్నారు



## మిర్యాలగూడ




## విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### -మిర్యాలగూడ షీటీమ్ ఎస్ఐ నరేష్

*మిర్యాలగూడ, జనవరి 30 ప్రభాతవార్త*



విద్యార్థులు, యువత మత్తుపదార్థాల వల్ల కలిగే దుష్టభావాలపై అవగాహన కలిగి వాటికి దూరంగా ఉండాలని మిర్యాలగూడ షీటీమ్ఎస్ఐ కె.నరేష్ అన్నారు. నల్లగొండ జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అదేశాల మిర్యాలగూడ షీటీమ్ పోలీసులు గురువారంపట్టణంలోని నారాయణ హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఫోక్సో చట్టం,సైబర్ క్రైమ్, సోషల్‌మీడియా వల్ల కలిగే నస్టాల గురించి విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాల నియంత్రణకు విద్యార్థులతో పాటు అందరూ సహకరించాలన్నారు. మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా నల్లగొండను మార్చేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ ప్రభాకర్, హోంగార్డ్ అలీ, స్కూల్ ప్రిన్సి పల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారులకు ఘన సన్మానం

*మిర్యాలగూడ, జనవరి 30 ప్రభాతవార్త*



గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డులు పొందిన దామరచర్ల తహశీల్దార్ జవహర్‌నాయక్, మండల వైద్యాధికారి డాక్టర్‌అడావత్ నాగేశ్వర్‌రావులను గురువారం సేవాలాల్ సేన జిల్లా కమిటి అధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధనావత్ ప్రకాష్‌నాయక్ మాట్లాడుతూ వృత్తిపరంగా చేసినటువంటి సేవలను గుర్తించి ఉత్తమ అవార్డులువారికి అందజేయడం అభినందనీయమన్నారు. మండలంలో ఉత్తమ అధికారులుగా పేరుతెచ్చిన వారు రాబోయే రోజుల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ మరిన్ని సేవా కార్యక్రమాలు, రాష్ట్ర అవార్డులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటి సభ్యులు దీరావత్ మోహన్‌నాయక్, సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు వీరానాయక్, సచిన్‌నాయక్, సేవాలాల్, నాయకులు బాబునాయక్, ప్రసాద్, అమృఆయక్ మున్నా, మహిళా నాయకురాలు శారదా, మంగతానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో ఉన్న, ఎరువులను , విత్తనాలను వినియోగించుకోవాలి

*వేములపల్లి , జనవరి 16: ప్రభాతవార్త :*

ఉమ్మడి వేములపల్లి మండలంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) లో,అందుబాటులో ఉన్న ఎరువులు, విత్తనాలను, రైతులు వినియోగించుకోగలరని, వేములపల్లి, (పిఏసిఎస్) చైర్మన్ జడ రాములు యాదవ్ కోరారు,రైతులు తమ, తమ ఆధార్ కార్డు, భూమి పట్టాపాస్ బుక్ జీరాక్స్ లను వెంట తెచ్చుకొని,ఎరువులు, విత్తనాలను తీసుకోగలరని, ఎరువుల వివరాలు,, 1) యూరియా రేటు 266/2)డిఏపి 1350/3)స్పిక్ 20:20:20 013,1160/4)ఐ పి ఎల్ 20:20:013, 1090/5)14:35:14 , 1700/6)ఫోటాష్ (ఎమ్ ఓ పి ) 1550/7) జిప్స్ మ్ 400/ గాను, విత్తనాలు 1)ఎమ్ టీ యు 1010(25 కిలోలు ) 995/ 2)కే ఎన్ ఎమ్ 118 (25 కిలోలు )995/ రూపాయలు ధర ఉన్నట్లు గాను, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని రైతులకు సూచించారు.

# అధికారం వచ్చి 420 రోజులు దాటిన 420 హామీల్లో ఏ ఒక్కటీ నెరవేరలేదు

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 30, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులు గడిచిన ఇచ్చిన 420 హామీలు అమలు కాలేదని హుజూర్ నగర్ మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, టిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్ లు అన్నారు. హుజూర్ నగర్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ తోపాటు నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసిం హారెడ్డి పిలుపుమేరకు ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వినతి పత్రం సమర్పించి అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులు దాటినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల తోపాటు 420 హామీలను వంద రోజుల్లో అమలుపరుస్తామని ప్రజలకు వాగ్దానం చేసి దొంగ మాటలతో అధికారంలోకి వచ్చి ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు పరచకుండా ప్రజలను, రైతులను నిరుద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు ప్రజలకు ఇచ్చిన హామీలను తుం గలో తొక్కి అధికారం అనుభవిం చుకుంటూ పబ్బం గడుపుకుం టూ



ప్రజల సమస్యలు పట్టించు కోకుండా కాంగ్రెస్ పార్టీ వ్యవహ రిస్తున్న తీరుకు నిరసనగా ఈ ఆందోళన కార్యక్రమం చేపట్టా మన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన హామీలు ప్రజల సమ స్యలను పట్టించుకొని వాటిని నెరవేర్చాలని కోరుతు న్నామని, ఆ నెరవేర్చే బుద్ధిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి సీఎం రేవంత్ రెడ్డికి కల్పించాలని గాంధీ గారికి వినతి పత్రం ద్వారా కోరుతున్నామన్నా రు. ఈ కార్యక్రమంలో టిఆర్ ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్ ,డాక్టర్ కే ఎల్ ఎన్ రెడ్డి,ముల కలపల్లి రాంబాబు పారేపల్లి నరసింహా రావు,రామిశెట్టిరాము సిగ సత్య నారాయణ,గొబ్బిరాము, జడ అంజి, చికాకోల్ల శ్రీనివాస్ చారి ఎస్కే రఫీ, కస్తాల రామ కృష్ణ వేముల అఖిల్, అమరోజు నాగరాజు టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పి.డి.ఎస్.యు.రాష్ట్ర జనరల్ కౌన్సిల్ నుజయప్రదంచేయండి

*నేరేడుచర్ల జనవరి 30 ప్రభాతవార్త*

ఫిబ్రవరి 4 ,5 తేదీల్లో భద్రాచలంలో జరుగు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ కోరారు. గురువారం నేరేడుచర్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర జనరల్ కౌన్సిల్ వాల్ పోస్టర్స్ ను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యరంగా అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు .తెలంగాణ రాష్ట్రంలో 7500 కోట్ల రూపాయల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో లక్షలాదిమంది పేద విద్యార్థులు ఆర్థికపరమైన అవస్థలు పడుతున్నారని తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, యుజిసి అధికారులు రాష్ట్ర యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే సంస్కరణలు తీసుకు వస్తున్నారని ఆందోళన వ్యక్తం



చేశారు. హాస్టల్స్ లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.విద్య రంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువస్తున్న విద్యార్థి వ్యతిరేక సంస్కరణలపై రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో విద్యార్థి ప్రతినిధుల సమక్షంలో సమగ్రంగా చర్చించి, ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవడానికి భవిష్యత్ కార్యాచరణను ప్రకటించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు మాతంగి విజయ్, అరుణ్,చక్రవర్తి,శివ,సంతోష్, వెన్నెల, శ్వేత,శృతి, నవ్య, అఖిల, వినయ్, సంజయ్,బన్నీ,సాయి, నవీన్, సల్మాన్, భాను తదితరులు పాల్గొన్నారు

# రైస్ మిల్ డ్రైవర్ల వేతనాలు పెంచాలి

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 30, ప్రభాతవార్త :*

పెరిగినన ధరలకు అనుగు ణంగా రైస్ మిల్ డ్రైవర్ల వేతనా లు పెంచాలని టిఆర్ఎస్ కే వి నియోజకవర్గ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను లు అన్నారు. గురువారం గేట్ మీటింగ్ లో డ్రైవర్లు జీతభత్యా ల సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ 8 గంటల పని విధానం, కుదిరిన ఒప్పందం ప్రకారం కూలి వేతనాలు, అలవెన్స్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 12 గంటల పని విధానాన్ని వ్యతిరేకిస్తు న్నట్లు తెలిపారు. గంటల పని విధానం కావాలని డ్రైవర్ల ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అలాగే శుక్రవారం రైస్ మిల్ అసోసియేషన్ లో అధ్యక్ష కార్య దర్శులు జీతాలు అలవెన్స్ చర్చలకు ఆహ్వానించారని డ్రైవ ర్ల అందరూ ఉదయం 10 గంటల 30 నిమిషాలకు



రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్ కు రావాలని అన్నారు. చర్చలు విఫలమైతే సమ్మెకు దిగడానికి సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో టిఆర్ఎస్కెవి రైస్ మిల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు చలు వాది సైదులు, సిఐటియు అధ్యక్షులు చింతకాయల పర్వతాలు, ప్రధాన కార్యదర్శి ఎర్రయ్య, ఇంటి తిరపయ్య, బండ వెంకట్ రెడ్డి వెంకన్న, డ్రైవర్లు పాల్గొన్నారు

# సత్యా, అహింస ల మార్గదర్శకుడు మహాత్మా గాంధీ

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 30, ప్రభాతవార్త*

: సత్యం అహింస ల మార్గదర్శ కుడు మహాత్మా గాంధీ అని పట్ట ణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి లక్ష్మీనరసిం హారావు అన్నారు. గురువారం మహాత్మా గాంధీ 74 వ వర్ధంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ పార్కు వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పలువురు నాయకులతో కలిసి ఆయన పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గాంధీ జీవితం నేటి తరాల కు ఎంతో ఆదర్శప్రాయమని ఆయన అన్నారు. మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి నర్సింహా రావు, వైస్ ప్రెసిడెంట్ మాజీ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వర రావు,వర్తక సంఘము అధ్యక్షు లు నీరుమల్ల నర్సింహరావు మాశెట్టి అనంతరాములు,ఉప్ప ల రమేష్ , ఆంజనేయు స్వామి దేవస్థానం అధ్యక్షులు పోలిశెట్టి వెంకటేశ్వర్లు,గెల్లి విద్యాసాగర్ , కుక్కడుపు కోటేశ్వరరావు,బచ్చు రామారావు, అశోక్, నారాయణ రావు జూలకంటి ఊపేందర్ ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు వంకాయల పద్మావతి, ఆరేటి వెంకట లక్ష్మి వాసవి క్లబ్ అధ్యక్షులు కరాల పాటి పాపారావు, కార్యదర్శి వీరవెల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు, వాసవి వని త లెజెండ్ క్లబ్ అధ్యక్ష కార్యద ర్శులు పోలిశెట్టి ఝాన్సీ రాణి ప్రవళిక కోశాధికారి కొండా లీల, పలువురు ఆర్యవైశ్య ప్రముఖు లు మహిళా సంఘ నాయకులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

*.చింతలపాలెం ( ప్రభాత వార్త) జనవరి 30 :*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను త్వరగా అమలు చేయాలనీ బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మోర్తాల వెంకటరెడ్డి అన్నారు..గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి, పూల మాలలు వేసి నివాళులర్పించారు.. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులు అవుతున్నప్పటికీ హామీలను అమలు చేయకుండా మాటలు దాటవేస్తూ పబ్బం గడుపుతుందన్నారు.. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కాలం దాటవేస్తున్న ప్రభుత్వ పని తీరుకు నిరసనగా గాంధీజీ చిత్ర పటానికి వినతి పత్రం అందజేశారు...మంచి పాలన రాష్ట్ర ప్రజలకు అందించే విధంగా మంచి బుద్ధిని ప్రస్తుత ప్రభుత్వ పాలకులకు ప్రసాదించాలని వినతిలో పేర్కొన్నట్లు తెలిపారు.. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ వెంకటరెడ్డి, నాయకులు, శ్రీనివాసరావు, రామ కోటిరెడ్డి, మైబల్లి, తిరుపతి, మధు, తదితరులు పాల్గొన్నారు..

# హుజూర్ నగర్ వార్త

## ఘనంగా జాతిపిత వర్ధంతి

*నేరేడుచర్ల జనవరి 30 ప్రభాతవార్త*



జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని గురువారం నేరేడుచర్లలో వాసవీ వనితా క్లబ్బు ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రధాన కూడలివద్ద మహాత్మా గాంధీ చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ డిస్ట్రిక్ట్ ఆరోగ్య శిబిరాల చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, అమ్మకు గౌరవం డిస్ట్రిక్ట్ చైర్మన్ కందిబండ శ్రీనివాసరావు, జోన్ చైర్మన్ గెల్లీ లక్ష్మీ నరసింహారావు, గెల్లీ లక్ష్మీ ప్రసన్న, వాసవి క్లబ్ అధ్యక్షుడు యాగా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అయిత సుమంత్, వనిత క్లబ్ కోశాధికారి చెరుకు కవిత, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు మాశెట్టి లక్ష్మయ్య, ఊటుకూరి నటరాజ్, వాసవీ క్లబ్ సభ్యులు గజ్జల కోటేశ్వరరావు, తడకమళ్ళ పరమేశం, తాళ్లూరి శ్రీనివాస్, జూలూరి అశోక్, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, వెంపటి వెంకన్న, రాచకొండ రవి, అనంతుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## నేడు సోమప్ప దేవాలయంలో బహిరంగ వేలం

*నేరేడుచర్ల జనవరి 30 ప్రబాతవార్త*

నేరేడుచర్ల మండలంలోని చారిత్రాత్మక సోమప్పదేవాలయంలో మధ్యాహ్నం 200 గంటలకు మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 25 నుండి మార్చి ఒకటి వరకు కొబ్బరికాయలు లడ్డు పులిహోర విక్రయించడానికి, సైకిల్ స్టాండుకు బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ మేనేజర్ కొంకపాక మృత్యుంజయ శాస్త్రి, ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ లు గురువారం తెలిపారు, వేలంపాటలో పాల్గొన్న దలచిన వారు కొబ్బరికాయలకు లడ్డు పులిహోర విక్రయాలకు 5000 రూపాయల చొప్పున, సైకిల్ స్టాండ్ కు 3000 రూపాయలు డిపాజిట్ చెల్లించి దేవాలయ నియమాలను పాటించి వేలంపాటలో పాల్గొనాలని కోరారు, సరైన వేలంపాట రానీపక్షంలో పాటను రద్దు కానీ వాయిదా కానీ వేయబడుతుందని పేర్కొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహాని కి వినతి

*నేరేడుచర్ల జనవరి 30 ప్రభాతవార్త*

తెలంగాణలోని ప్రజలను 420 బూటకపు హామీలతో మోసం చేసి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నేటికీ 420 రోజులు పూర్తయినందున ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా పాలకులకు బుద్ధిని ప్రసాదించాలని గాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి గురువారం నేరడుచర్లలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని ఇచ్చారు, ఈ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని వాగ్దానం చేసి నేడు మాటతప్పారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నేటికీ 420 రోజులు,గడిచినా కూడా తెలంగాణ ప్రజలకు అందని 420 హామీలు, ఆరు గ్యారంటీలు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేయకుండా ప్రజలను రైతులను పెన్షన్ దారులను కాంగ్రెస్ ప్రభుత్వంమోసం చేసిందని ఆరోపించారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ కి మహాత్మా గాంధీ కలలోకి వచ్చి ఈ 420 హామీలను అమలు చేయుమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉపదేశించాలని కోరారు, ఈ కార్యక్రమంలో.బీఆర్ఎస్ పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు సైదులు,మాజీ మార్కెట్ చైర్మన్ నాగండ్ల శ్రీధర్,రాపోలు నవీన్ కుమార్,ఇంజమూరి రాజేష్,హుస్సేన్,ఇంజమూరి రాములు,చిట్యాల శ్రీను.జెట్టి వెంకన్న,ఇనపాల పిచ్చిరెడ్డి కాశీనాథ్,కొణతం సత్యనారాయణ రెడ్డి,భరత్,రాంరెడ్డి,వినాయక రావు,బొడ్డుపల్లి సుందరయ్య,శ్రీను నాయక్,శ్రీను,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతా నియామాలు పాటించాలి

## - ప్రతి ఒక్కరు హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 30 ప్రభాతవార్త*

రహదారిపై ప్రయాణించే వారు ప్రతి ఒక ్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని పలువురు నాయకులు, ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు అన్నారు. గురువా రం హుజూర్‌నగర్ పట్టణంలోని లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ గత కొంతకాలంగా రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయని దీనికి కారణం అతివేగం, మద్య ం తాగి వాహనాలు నడపటం, సరైన రక్షణ మార్గాలై న హెల్మెట్, సీటు బెల్ట్ పెట్టకపోవడమని అన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు విధిగా డ్రైవింగ్ లైసెన్ ్స, హెల్మెట్, ఇన్సూరెన్ ్స ఖచ్చితంగా కలిగి ఉండాలని, ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాణాలు కాపాడుకునే అవకాశం అలాగే ప్రమాదంవల్ల ఏదైనా నష్టం జరిగితే ఇన్సూరెన్స్ సౌకర్యం ఉపయోగపడుతుందని సూచించారు. ఈ సందర్భంగా 30మందికి 9వ వార్డు మాజీ కౌన్సిలర్ బొల్లెద్దు ధనమ్మ జైలు హెల్మెట్‌లను ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్ ్స అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు దొంతిరెడ్డి



సంజీవరెడ్డి, అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, గ్రీన్ ఉడ్ స్కూల్ కరస్పాండెంట్ తుమ్మ మర్రెడ్డి, కాకతీయ స్కూల్ కరస్పాండెంట్ కా కి శ్రీధర్‌గౌడ్, ఎండిఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ భూపాల్‌రెడ్డి, శ్రీచైతన్య డీన్ ప్రేమ్‌సాగర్, జన చైతన్య ట్రస్ట్ అధ్యక్షుడు పార సాయినాయుడు, డిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గు పాటి బాబూరావు, నాయకులు శ్రీనివాసరాజు, ఇంద్రారెడ్డి, సత్యనారాయణ, రామిశెట్టి శ్రీనివాస్, ఈశ్వరాచారి, గడ్డం రాజు, అచ ్చయ్య, చంద్రశేఖర్, లక్ష్మణ్, పలు ఆటో యూ నియన్, లారీ యూనియన్ నాయకులు, ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# స్పర్ష కార్యక్రమం సందర్భంగా సాముహిక ప్రతిజ్ఞ

*రాజాపేట, జనవరి 30*

రాజాపేట మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి రోజున స్పర్శ కార్యక్రమం సందర్భంగా కుష్టు నివారణ కార్యక్రమం పై అవగాహన, సామూహిక ప్రతిజ్ఞ నిర్వహించారు. ప్రభుత్వ వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏఎన్ఎం అనిత సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఈఓ బల్ల దామోదర్, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, తాజా మాజీ సర్పంచి ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, తాజా మాజీ ఉపసర్పంచి బెజగం రాజేశ్వర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్



గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ, రాజపేట మండలం బిఆరెస్ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, మంచాల భద్రయ్య, రాజపేట మండల రైతు జేఏసీ కన్వీనర్ ఎర్ర గోకుల జస్వంత్, గౌటె లక్ష్మణ్, గోపగాని యాదగిరి గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింలు, జన్నే సిద్దులు, మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్, మార్త జగదీశ్వర్, ఇమ్మడి నర్సింలు, ఇమ్మడి శ్రీనివాసులు నంగునూరు రాజు, బుడమ సత్యనారాయణ, పెద్ది సంతోష్ బెజుగం శ్రీనివాసులు బెజుగం చంద్రశేఖర్, ఉప్పల శ్రీనివాసులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ సొసైటీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం

*తుర్కపల్లి ,జనవరి 30 ప్రబాతవార్త*

గత ఐదు సంవత్సరాల్లో పిఎసిఎస్ సొసైటీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా 1109 మందిని సభ్యులుగా చేర్చుకున్నట్లు తెలిపారు. ఐదు సంవత్సరాల్లో క్రాప్ లోన్లు 690మందికి నాలుగు కోట్ల 31 లక్ష రూపాయలు మంజూరు చేసినట్టు తెలిపారు. ఐదు సంవత్సరాల్లో లాంగ్ టర్మ్ మాడిగేజ్ లోన్లు రెండు కోట్ల రూపాయలు ఇచ్చినట్లు తెలిపారు. చిరు వ్యాపారులకు నాలుగు లక్షల రూపాయలు అందజేసినట్టు తెలిపారు. పిఎసిఎస్ కార్యాలయం ఆవరణలో నూతన షాపింగ్ కాంప్లెక్స్ ను 32 లక్షల 85 వేల తో నిర్మించినట్లు తెలిపారు. సొసైటీ బి గ్రేడ్ 10 లక్షల 46వేల రూపాయల లాభంతో నడుస్తుందని అన్నారు. గతంలో క్రాప్ లోన్లు తీసుకున్నవారు చెల్లించి సంస్థను అభివృద్ధి పథంలో నడిపించాలని అన్నారు. లేని పక్షంలో లోను చెల్లించని వారికి నోటీసులను జారీ



చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొంద్ర ముత్యాలు, మాజీ చైర్మన్ పిన్నపరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బోరెడ్డి రామిరెడ్డి, మాజీ సర్పంచ్ పడాల చంద్రం, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ కల్లూరి నరసింహారెడ్డి, డైరెక్టర్లు పోరెడ్డి మాధవి లత, గిద్దె అండమ్మ, చెక్కల మల్లేశం, భూక్య నర్సింలు, చింతపండు చంద్రమోళి, దాసరి నర్సింహులు, జెల్ల వెంకటేశం, వేముల లక్ష్మీనరసయ్య, బానోతు బిచ్చ ,దుబ్బల రామచంద్రయ్య సీఈవోలు నారా రమేష్, బోరెడ్డి జనార్దన్ రెడ్డి, సిబ్బంది బైండ్ల భాగ్యమ్మ పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి

*. ఆలేరు జనవరి 30 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయాలని కోరుతూ గురువారం ఆలేరు రెవెన్యూ అధికారి పూర్ణచందర్ కు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆచరణ సాధ్యం కానీ హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని అన్నారు. ప్రజా పాలన అంటూ ప్రజల నుండి పదే పదే దరఖాస్తులు తీసుకోవడమే జరుగుతుంది గానీ ఇప్పటివరకు ఏ ఒక్క హామీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిపోతున్న కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా ఒక్కరికి కూడా రాలేదు. ఈ నెల 26న అర్ధరాత్రి నుంచి బ్యాంకు ఖాతాలో రైతు భరోసా పడుతుంది అని చెప్పి రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. రైతులు రోజురోజు డబ్బుల కోసం పడిగాపులు కాస్తు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. రైతులను ఇబ్బంది చేసిన ఏ ప్రభుత్వం నిలబడిన దాఖలాలు లేవని హెచ్చరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఇవ్వాలని లేనిపక్షంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యపరిచి ప్రభుత్వంపై ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ మండల ప్రధాన కార్యదర్శి వడ్డేమాన్ నరేందర్ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు అర్చన నాయకులు కంతుల శంకర్ యాదగిరి సందీప్ వెంకటేష్ అమరేందర్ వడ్డేపల్లి కిషన్ బైరి మహేందర్ సారయ్య సంపత్ ఆంజనేయులు స్వామి ప్రదీప్ గాదే వాసు జి పరశురాములు శివ తదితరులు పాల్గొన్నారు.






# వేపలమాదవరంలో మై హోం పశు వైద్యశిబిరం

*మేళ్లచెరువు జనవరి 30 ప్రభాతవార్త*



మండలంలోని వేపలమాధవరం గ్రామంలో గురువారం మై హోం ఇండ స్ట్రీయస్ మహా సిమెంట్ ఆధ్వర ్యంలో మెగా ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. సుమారు 4 వేల గొర్రెల, మేకలకు, 1,000 పశువులకు ఉచిత వైద్యంను, ఉచిత మందులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పశువైద్య అధికారి శ్రీనివాసరా వు, పరిశ్రమ అధికారులు ఉత్తమ్‌సింగ్, శ్రీనివాసరావు, డాక్టర్ నాగేశ్వరరావు, రత్నం, మాజీ సర్పంచ్‌లు సునిత బాలరాజు, మోహనరెడ్డి, శ్రీనివాసరావుతోపాటు వేలాది మ ంది రైతులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

## - సహాయ కమీషనర్ భాస్కర్

*మేళ్లచెరువు జనవరి 30 ప్రభాతవార్త*



స్థానిక శ్రీరామ మందిరంలో గురువారం దేవాదాయశాఖ సహాయ కమీషనర్ భాస్కర్ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సహాయ కమీష నర్ మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి, భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఆలయ మర్యాదలతో సహాయ కమీషనర్‌ను వేద ఆశీర్వచనం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ నక్క కొం డారెడ్డి, కార్యనిర్వహణ అధికారి నాగెళ్ల శంభిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, కూన్‌రెడ్డి కొండా ె ండ్డి, లంకెల నర్సి ంహారెడ్డితోపాటు ఆలయ అభివృద్ధి కమిటీల సభ్యులు, భక్తులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో రోడ్డు భద్రత వారోత్సవాల అవగాహన

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదగిరిగుట్ట పట్టణంలోని ఎస్ ఎల్ ఎన్ ఎస్ జూనియర్ కళాశాలలో రోడ్డు భద్రత వారోత్స వాల సందర్భంగా ట్రాఫిక్ సిఐ ఎలగొండ కృష్ణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన తరగతి నందు హెల్మెట్, సీట్ బెల్ట్ వల్ల ఉపయోగాలు, రోడ్డు ప్రమాదాలు ఏ విధంగా జరుగుతాయో వివరించారు. డ్రైవింగ్ చేయవలసిన వయస్సు, మైనర్లు డ్రైవింగ్ చేస్తే అందుకు సంబంధించిన పనిష్మెంట్లు, రోడ్డు క్రాస్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, త్రిబుల్ రైడింగ్ వల్ల జరిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ ట్రాఫిక్ అవగాహన తరగతి నందు కళాశాల ప్రిన్సిపల్ కిషోర్ కుమార్, యాదాద్రి ట్రాఫిక్ పిఎస్ సిబ్బంది సలీం, మహేందర్ రెడ్డి, కాశి, నరేష్, హనుమంతు కళాశాల అధ్యాపకులు మహేందర్, రాంబాబు, జ్యోతి, ప్రసన్నలక్ష్మి, వెంకటకృష్ణ పూజిత తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన పోరాడుతాం

### . మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్

*తుంగతుర్తి.జనవరి31. ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీల అమలులో పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. గురువారం నియోజకవర్గ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు 420 హామీలు 420 రోజు లు అయినాకాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చకపోవడంతో ప్రభుత్వ మోసపూరిత పాలనను నిరసిస్తూ మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ వినతి పత్రం అందజేసి అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలోప్రజలు.రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు రాష్ట్రంలో ప్రజా పాలన కాదు రాక్షస పాలన కొనసాగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం కాలేశ్వరం జలాలను ఇచ్చే సోయి కూడా లేదని అన్నారు ప్రభుత్వానికి పరిపాలనపై అవగాహన లేదని అన్నారు ప్రశ్నించిన వారిపై దాడులు అక్రమ కేసులు పెడుతూ ప్రజా పాలన పేరుతో ప్రభుత్వం రాక్షస పాలన చేస్తుందని అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 420 రోజులు అయి నా ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని అన్నారు 6



గ్యారంటీ లలో 420 హామీలను అమలు చేయలేకపోతే ప్రజల మధ్యకు వచ్చి క్షమాపణ చెప్పాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్ రావు. టిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య. రఘునందన్ రెడ్డి. రజాక్. దావుల వీరప్రసాద్. మల్లయ్య. ఉప్పలయ్య. కల్లట్లపల్లి శోభన్ బాబు. విష్ణువర్ధన్ రెడ్డి. దొంగరి శ్రీను. తడకమల్ల రవికుమార్. గోపగాని శ్రీను. తునికి సాయిలు. తునికి లక్ష్మి. గోపగాని వెంకన్న.మట్టపల్లి శ్రీశైలం. కేతిరెడ్డి గోపాల్ రెడ్డి. కోడి శ్రీనివాస్. నర్సింగ్ నాయక్. మల్యాల రాములు. జటంగి రవి. తదితరులు పాల్గొన్నారు

## సెమ్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ లెవెల్ 2 పరీక్షకు ఎంపికైన నాగార్జున విద్యార్థులు

*నూతనకల్.. జనవరి 30 ప్రభాతవార్త..*

.. సెమ్స్ ఒలంపియాడ్ల్ఫౌండేషన్ సాఫ్ ఎన్ ఎల్ టి టి 2025 హైదరాబాద్ వారిచే ఈనెల 11న నిర్వహించిన సెమ్స్ ఒలంపియాడ్ లెవెల్ 1 ఎగ్జామినేషన్ లో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి ఎన్ఎస్ఈఎంఎస్ 2025 లెవెల్ 2 పరీక్షకు మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ గురువారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మ్యాథ్స్ విభాగంలో 10 మంది, సైన్స్ విభాగంలో 12 మంది, ఇంగ్లీష్ విభాగంలో 13 మంది విద్యార్థినీ విద్యార్థులు లెవెల్ 2 పరీక్షకు ఎంపికైనట్లు వారు తెలిపారు.లెవెల్ 2 కు ఎంపికైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు.ఐఐటి,నీట్ పోటీ పరీక్షలలో రాష్ట్రస్థాయిలో విద్యార్థులు



పోటీ పడడంతో పాటు లెవెల్ 2 ఎగ్జామినేషన్ కు అర్హత సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,బిక్కి రామన్న గౌడ్,మహమ్మద్ మతిన్,నేతి సౌమ్య,రాజేశ్వరి, నవ్య,మోనిక,సునీత,ప్రియాంక, హేమ లత,ప్రియాంక,పావని, యాస్మిన్ విద్యార్థినీ విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించాలి.

*.నూతనకల్.. జనవరి 30ప్రభాతవార్త.*

.ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించాలని డాక్టర్ కోటాచలం అన్నారు.గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని రికార్డ్స్ ను, ఫార్మసీ ని పరిశీలించారు.ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల మందులు ఉన్నా యా లేవా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని,విధి నిర్వహణలో ఎలాంటి అశ్రద్ధ వహించరాదని సిబ్బందికి సూచించారు. అనంతరం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా స్పర్శ



(కుష్టు) వ్యాధి కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి కీసర ఆశ్రిత రెడ్డి, సిహెచ్ఓ చరణ్ నాయక్,యస్ యన్ శైలజ,హెచ్ఎస్ చిన్ని, శ్రీలక్ష్మి ,ప్రజలు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరణ

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

సూర్యాపేట మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా గురువారం మున్సిపల్ కార్యాలయంలో అడిషినల్ కలెక్టర్ డాక్టర్ పి.రాంబాబు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించి పట్టణంలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండాలి అని, ప్రజలకు నీటిసరఫరా లోఎలాంటి ఇబ్బంది కలగ కుండా సక్రమంగా నీటిని సరఫరా చేయాలి అన్నారు .. అదే విధంగా ప్రజల నుండి రావలసిన ఇంటి పన్నులు ,నల్లా బిల్లులు 100 వసూలు చేయాలి అన్నారు,ప్రభుత్వ శాఖలు,విద్యుత్ శాఖా నుండి రావలసిన ఇంటి పన్ను వసూలుకు నోటీసులు జారీ చేయాలి అన్నారు,అనుమతి లేకుండా భవన నిర్మాణములు చేసిన ,అదనపు అంతస్తులు,పెంట్ హౌజ్ లునిర్మాణము చేసిన టౌన్ ప్లానింగ్ నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకోవాలి అన్నారు,జనన మరణ సర్టిఫికేట్లను జారీలో నిబద్దతో జారి చేయాలి అన్నారు, ఎల్ ఆర్ ఎస్



దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా త్వరిత గతిన పూర్తి చేయాలి అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్,ఇ.ఇ.కిరణ్,డి.ఇ సత్యారావు,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగ ండ్ల.శ్రీనివాస్,ఆర్.ఓ.కళ్యాణి, టీపీ ఎస్ .శశికుమార్ ,హెల్త్ అస్సిటెంట్ సురేష్ ,జూనియర్ అస్సిటెంట్ లుఎండీ.గౌసుద్దీన్,ఎస్.ఎస్ .ఆర్.ప్రసాద్ ,ఇండ్లమనోజ్ కుమార్ ,యాదగిరి,శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## పరువు హత్యకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలి

*నాగారం జనవరి 30 ప్రభాతవార్త సూర్యాపేట*

జిల్లా కేంద్రంలో పరువు హత్యకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల జేఏసీ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు చిప్పలపల్లి ఉపేందర్ డిమాండ్ చేశారు. గురువారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్టం కఠినంగా వ్యవహరించి చర్యలు తీసుకున్నప్పుడు మాత్రమే ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని అన్నారు. కులగజ్జి తో ఉన్న ఇలాంటి వ్యక్తుల్ని నేటి సమాజం నుండి వెలివేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దున్నపోతుల చంద్రశేఖర్ చిప్పలపల్లి యాదగిరి లింగస్వామి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.






## ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలి

*.నూతనకల్.. జనవరి 30 ప్రభాతవార్త*

..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా కూడా విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ ట్యూషన్ ఫీజు ల పట్ల నిమ్మకు నీరెత్తిన చందంగా వ్యవహరిస్తుందనీ రాష్ట్ర విద్యార్థి యువజన సంఘం అధ్యక్షులు అనంతుల రామ్మూర్తి గౌడ్, ఎంబీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బడే సాహెబ్ లు అన్నారు.గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులకు నాలుగు సంవత్సరాలు గడిచిపోతుంది.ఇలాంటి తల తోక లేని పనులు గడిచిన ప్రభుత్వంలో చేయడం వలనే వారిని గద్దించామని ఈ విషయాన్ని ఇప్పటి ముఖ్యమంత్రి ఎప్పుడూ మర్చిపోవద్దని ఇక పోరాటాల ద్వారానే తమ హక్కులను సాధించుకోవచ్చు అనే విషయాన్ని ప్రతి ఒక్క విద్యార్థులు గుర్తించుకోవాలని అన్నారు.ఫిబ్రవరి అసెంబ్లీ సమావేశాల వరకు విద్యార్థులకు రావాల్సిన పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు ట్యూషన్ ఫీజులు అద్దె భవనాల అద్దెలు మెయింటెనెన్స్ ఇవన్నీ ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించకపోతే అసెంబ్లీనీ ముట్టడిస్తామని సచివాలయాన్ని ముట్టడిస్తామని తక్షణమే విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘం,ఎంబీసీ విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా కి అంతరాయం

*నాగారం జనవరి 30 ప్రభాతవార్త*

నేడు మండల పరిధిలోని ఫణిగిరి 33/11కె వి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫణిగిరి ఈటూరు మామిడిపల్లి అనంతారం మాలిపురం మరియు ఇండస్ట్రీస్ కు మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏ ఈ మహేంద్ర నాథ్ తెలిపారు. సబ్ స్టేషన్ నందు అత్యవసర మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా కి అంతరాయం ఏర్పడుతుందని కావున వినియోగదారుల సహకరించగలరని ఆయన కోరారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి

*మోతె... జనవరి 30 ప్రభాతవార్త*



...మండలంలోని హుస్సేన బాద్ గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర వ్హించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, మాజీ సర్పంచులు పిచ్చయ్య, ఆంధ్ర రెడ్డి, వీరభద్రారెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మర బోయిన లింగయ్య, సీనియర్ నాయకులు నాగిరెడ్డి, హనుమారెడ్డి, ఉపేందర్ రెడ్డి ,చంద్రారెడ్డి ,రాంబాబు ,వెంకన్న, వీరారెడ్డి, నాగన్న, సోమన్న ,అశోక్ సైదులు, లింగయ్య సత్తిరెడ్డి చంద్రశేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుల దురంకార హత్యలను ఖండించండి

*తుంగతుర్తి. జనవరి 31. ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన వడ్లకొండ కృష్ణను కులాంతర వివాహం చేసుకున్నాడనే దురంకారంతో భార్గవి కుటుంబ సభ్యులు వారి బంధుమిత్రులు కలిసి అతి కిరాతకంగా చంపడం హేమమైన చర్య అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు గురువారం మృతుని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిం చి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన ఇంకా కులాంతర వివాహాలు చేసుకున్న వారిని తక్కువ కులం వాడిని చంపించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. తన భర్త కృష్ణను హత్య చేసిన భార్గవి కుటుంబ సభ్యులను మరియు మిత్రులను కఠినంగా శిక్షించాలని భార్గవి తెలియజేసినందుకు ప్రభుత్వం ఇప్పటికైనా జోక్యం చేసుకొని కుల అహంకారపురితమైన హత్యలు చేసిన వారికి కఠినమైన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు భవిష్యత్తులో ఇలాంటి హత్యలు జరగకుండా పోలీస్ అధికారులు చూడాలని సిపిఎం పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకుడు బుర్ర శ్రీనివాస్. కందాల శంకర్ రెడ్డి మండల నాయకులు పల్లా సుదర్శన్. దేవరకొండ యాదగిరి. సులేమాన్. చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## వయుత మహాత్ముడి శాంతియుత మార్గాన్ని ఎంచుకోవాలి



*చౌటుప్పల్, జనవరి 30 (ప్రభాతవార్త*

అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ చూపిన శాంతియుత మార్గంను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్టు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య రాజులు అన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకల సందర్భంగా స్థానిక గాంధీ పార్కులోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని శాంతియుతంగా నిర్వహించి ప్రపంచ దేశాలకే ఆదర్శప్రాయుడిగా నిలివాడన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిమండల ప్రధాన కార్యదర్శి డా॥ఉజ్జిని మంజుల, కోశాధికారి పోలోజు శ్రీలత శ్రీనివాస్‌చారి, ఉపాధ్యక్షురాలు బొబ్బిళ్ల సంధ్య మురళి, వనం మమత, రాజు, మునుకుంట్ల నీరజ ప్రభాకర్, విశ్వనాధుల ఘన్సీ రాణి, యానాల రాధిక, మునుకుంట్ల పద్మావతి, కాసుల కౌసల్య తదితరులున్నారు




## గుర్తు తెలియని వాహనం ఢీకుని యువకుడు మృతి

*చౌటుప్పల్, జనవరి 30 (ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం స్టేజి వద్ద దివీస్ పరిశ్రమ ముందు రోడ్డు దాటుతున్న వాహన దారుడిని గుర్తు తెలియని వాహనం ఢీకున్న సంఘటనలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకునంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా కాటెదాన్ గ్రామానికి చెందిన కంసాలి వీరభద్రయ్య(43) తన స్నేహితుడు వినయసాయిరెడ్డితో కలిసి ప్రైవేటు ఉద్యోగం కోసం ఇంటి నుంచి బయలుదేరారు. అంకిరెడ్డిగూడెం స్టేజి వద్ద రోడ్డు దాటుతున్న సమయంలో గుర్తు తెలియని వాహనం బలంగా ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలకు గురై అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ మేరకు మృతుడి సోదరుడు కంసాలి బాలబ్రహ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ తెలిపారు.

## నివాళులర్పించిన ఎస్సీ చైర్మన్ ప్రీతం

*మోత్కూర్ జనవరి 30 ప్రభాతవార్త.*



యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు కార్పొతుల వెంకన్న తండ్రి కారు పోతుల యాకయ్య మృతి చెందడంతో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అండం సంజీవరెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైల సోమిరెడ్డి ఐటికాల చిరంజీవి డాక్టర్ జి లక్ష్మీ నరసింహ రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జి రామచంద్ర గౌడ్, ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం జరిగిన అంత్యక్రియలో వారు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన పైళ్ల సోమిరెడ్డి.

*మోత్కూర్ జనవరి 30 ప్రభాతవార్త.*



మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని సాయి నగర్ కాలనీ చెందిన ఆకారపు మధు అనారోగ్య కారణంతో మృతి చెందాడు ఆయన మృతదేహానికి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు మృతుని కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు మృతుని కుటుంబానికి అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి సమీర్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పురుగుల నరసింహ కొనతం నరేందర్ రెడ్డి, మెంట నాగేషు మెంట సురేష జిట్ట నరేష్ తదితరులు పాల్గొన్నారు

## చౌటుప్పల్‌లో గాంజాయి పట్టివేత

*చౌటుప్పల్, జనవరి 30 (ప్రభాతవార్త*

చౌటుప్పల్ ఆర్టీసి బస్టాండ్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పదంగా సంచరిస్తున్న సమచారం మేరకు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఎస్.కృష్ణమాల్ అనుమానిత వ్యక్తి నుంచి నిషేదిత గంజాను స్వాదీనం చేసుకున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చౌటుప్పల్ ఎస్‌హెచ్‌ఓ సూచన మేరకు పోలీసు సిబ్బంది సతీష్, హరీష్, డ్రైవర్ కృష్ణతో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో ఆర్టీసి బస్టాండ్ సమీపంలోకి వచ్చిన సమయంలో ఓ వ్యక్తి చేతిలో ప్లాస్టిక్ కవర్ పట్టుకుని అనుమానితంగా సంచరిస్తున్న విషయాన్ని గుర్తించిన పోలీసు సిబ్బంది అతడిని పట్టుకునే ప్రయత్నం చేశారు. అది చూసి పారిపోయేందుకు పూనుకోగా వెంటపడి అతడిని వెంటబడి పట్టుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు తిసుకెళ్లిన తర్వాత విచారించగా నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన పంతంది సాయికుమార్(23)గా గుర్తించారు. గంజాయికి వ్యసనంగా మారి కొయ్యలగూడెంలో నివాసం ఉంటూ ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతే సమయంలో అస్సాం రాష్ట్రానికి చెందిన గోవిందు అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి తక్కువ ధరకు గంజాను కొనుగోలు చేసి ఈ ప్రాంతంలో పేద ప్రజలకు అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నాడని పోలీసులు తెలిపారు. పట్టుబడిన వ్యక్తి నుంచి సుమారు 200 గ్రాముల ఎండు గంజాను, రెడ్‌మీ కంపెనీకి చెందిన 2 సెల్‌ఫోన్లు స్వాదీనం చేసుకుని కేసు ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌హెచ్‌ఓ మన్మదకుమార్ తెలిపారు.

## మోసపూరిత వాగ్దానాలతో రైతులను ముంచిన కాంగ్రెస్ సర్కార్

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 30 ప్రభాతవార్త*



గత అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత మాటలు చెప్పి రైతులను నిండా ముంచిందని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రకాల డిక్లరేషన్ల పేరా ఆరు గ్యారంటీలు, 420 హామీలను గుప్పించి నేడు అధికారంలోకి రాగానే వాటిని విస్మరించారన్నారు. భే షరతుగా ప్రజలకు, రైతుకుల ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేని పక్షంలో బిఆర్‌ఎస్ ఉద్యమాలను మరింత ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నర్రి నర్సింహ, మండల పార్టీ అధ్యక్షులు కూసుకుంట్ల సత్తిరెడ్డి, గడ్డం మురళీధర్‌రెడ్డి, జక్కిడి ధన్వంతరెడ్డి, చిలువేరు భిక్షం, తెలంగాణ భిక్షం, శివరాత్రి విద్యాసాగర్, నలపరాజు రమేష్, కట్టెల లింగస్వామి, పానుగోతు పాండురంగానాయక్, అన్ని గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కందుల కొనుగోలు అధికారిగా గోపీనాథ్ నియామకం

*మోత్కూర్ జనవరి 30 ప్రభాతవార్త*



మోత్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు పరిశీలన అధికారిగా మోత్కూర్ వ్యవసాయ విస్తరణ అధికారి కె గోపీనాథ్ నియమిస్తున్నట్లు అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారి ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ గురువారం పత్రిక ప్రకటన విడుదల చేసినట్టు వ్యవసాయ విస్తరణ అధికారి టీ గోపీనాథ్ తెలిపారు

## రాజీవ్ స్మారక భవన్‌లో మహాత్ముడి వర్ధంతి వేడుకలు

*చౌటుప్పల్, జనవరి 30 (ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని రాజీవ్ స్మారక భవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఎండి.ఖయ్యూం, ప్రధాన కార్యదర్శి నల్ల నర్సింహ, పట్టణ అధ్యక్షులు సుర్వి నర్సింహగౌడ్, మాజీ కౌన్సిలర్ బోడిగె బాలక్రిష్ణ, రామాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, బోయ రామచంద్రం, చెరుకు లింగస్వామి, ముత్యాల గణేష్‌కుమార్, ఎండి.చాంద్‌పాషా, వర్కాల రాము, సాతిరి రమేష్, ఎస్‌కె.అమీర్ తదితరులున్నారు.

## యువత స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవాలి

### ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్

*చౌటుప్పల్, జనవరి 30 (ప్రభాతవార్త*



స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుని నేటి యువత స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవాలని చౌటుప్పల్ ఎస్‌హెచ్‌ఓ మన్మదకుమార్ అన్నారు. పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన హీరో డెస్టిని 125 హైటెక్ మోటార్ షోరూంను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఉపాది పొందడంతో పాటు ఇతరులకు ఉపాధి అవకాశాలను కల్పించడం పట్ల షోరం నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బొంగు రాజుగౌడ్, ఊదరి నర్సింహ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణగౌడ్, గుండెగోని లింగస్వామి, ఉప్పాగుల శ్రీనివాస్, చెరుకు సత్యనారాయణ తదితరులున్నారు.

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్

*చౌటుప్పల్, జనవరి 30 (ప్రభాతవార్త*

గత 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు, రైతులకు, యువతకు ఇచ్చిన హామీలను విస్మరించిందని, ప్రభుత్వం కళ్లు తెరిపించి రైతుకలు పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగేలా చూడాలని కోరుతూ వినూత్న రీతిలో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గిర్కాటి నిరంజన్, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొద్దు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు డిల్లీ మాధవరెడ్డి, దేవరపల్లి గో వర్ధన్‌రెడ్డి, టి.నర్సింహ, బొద్దు రాజేందర్‌రెడ్డి, చిన్నం బాలరాజు, గుండెబోయిన వెంకటేశం, ఊడుగు మల్లేశం, కొత్త పర్వతాలు, మునుకుంట్ల సత్యనారాయణ, గంగదేవి సైదులు, చెవ్వగోని మహేష్, కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, యాట యోగానందం, కొయ్యలగూడెం వెంకటేశం, చాంద్‌పాషా, శివగౌడ్, నర్సిరెడ్డితదితరులున్నారు,

### మహాత్మా గాంధీ కి నివాళులర్పించిన ఎస్సీ చైర్మన్.

మోత్కూర్ జనవరి 30 ప్రభాతవార్త మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మోత్కూర్ మార్కెట్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అండం సంజీవరెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైల సోమిరెడ్డి నూనమంతల వెంకటేశ్వర్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏం డి సమీర్ డాక్టర్ జి లక్ష్మీ నరసింహ రెడ్డి అవిశెట్టి అవిలి మల్లు గుండగోని రామచంద్ర గౌడ్ పురుగుల నరసింహ కో ల్కొండ యాదగిరి లంకల వేణు మెంట నాగేషు అవిశెట్టి స్వామి తదితరులు పాల్గొన్నారు

## ఆరు గ్యారంటీల అమలు లో విఫలమయిన కాంగ్రెస్

*హుజూర్ నగర్ రూరల్, జనవరి30, ప్రభాతవార్త*

: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమయ్యారని మాజీ జెడ్పిటిసి హుజూర్ నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు కొప్పుల సైదిరెడ్డి అన్నారు. గురువారం మండలం లోని లింగగిరి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి 420 రోజులు అయినప్పటికీ మహిళలకు ఉచిత బస్సు మినహా ఏ ఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేయలేదని ఆరోపించారు . బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ల పిలుపుమేరకు సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎన్నికల్లో



ఇచ్చిన హామీలను నెరవేర్చే బుద్ధి ప్రసాదించాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు . కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత మాటలతో ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన చేస్తుందని .....ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను 420 హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నబీ, మాజీ సర్పంచులు గుజ్జుల సుజాత అంజిరెడ్డి ,షేక్ అలీ, కీత జయమ్మ ధనమూర్తి , గల్లా సైదులు, కామిశెట్టి వెంకటేశ్వర్లు, కాసర్ల నాగేశ్వరరావు, మేడి రాము ,లక్ష్మణ్, దావీద్, సుందర్ ,సత్యనారాయణ ఇస్మాయిల్ , గుంజ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భూపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిక

*మాడుగులపల్లి, జనవరి 30 ప్రభాతవార్త.*



దాచారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు, దేశోజు రామాచారి, లేళ్ళ సందీప్ రెడ్డి, తమ అనుచరులతో కలిసి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, బిఆర్ఎస్ పార్టీ లో చేరారు, ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ నాయకులకు.. రైతులకు ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న వ్యతిరేక విధానాల పట్ల బయటికి వచ్చి ప్రజల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన రామాచారి, సందీప్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నో ఆశలు పెట్టుకుని ప్రజలు మార్పుకోరి కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి,తెచ్చుకుంటే... కాంగ్రెస్ నాయకులు పార్టీ ప్రజలను కార్యకర్తలు పట్టించుకోకుండా.. చూసుకుంటున్నారని.. సంవత్సర కాలంలోనే ప్రజలు ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత కనబరుస్తున్నారని.. తాము అనేక మార్లు పార్టీ దృష్టికి తీసుకపోయిన.. పట్టించుకునే పరిస్థితి లేదని.. ప్రజలు మళ్లీ కేసిఆర్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని అందుకే తాము కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీ చేరున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, లొడంగి గోవర్ధన్, కార్యదర్శి వనపర్తి నాగేశ్వరరావు, కందుల లక్ష్మయ్య, గాదె వివేక్ రెడ్డి, స్థానిక నాయకులు ఎర్రమాత శ్రీనివాస్ రెడ్డి బుర్రి సందీప్ పగిళ్ల వెంకన్న కుంట్ల ఆంజనేయులు ఎర్రమద ప్రభాకర్ రెడ్డి చంద్రారెడ్డి పిల్లి కోటేష్ బెక్కం సతీష్ పగిళ్ల సతీష్ సుమన్ నాగరాజు సతీష్ అంజి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతలేని విత్తనాలతో నష్టపోయాం గడ్డిపల్లిలో సీడ్స్ కంపెనీ ఎదుట రైతుల ఆందోళ

*గరిడేపల్లి జనవరి 30 ప్రభాతవార్త*

నాణ్యతలేని విత్తనాలతో పంటలు నష్టపోయామంటూ తమకు న్యాయం చేయాలంటూ గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలోని వెంకట సాయి సీడ్స్ సంస్థ ముందు గురువారం రైతులు ఆందోళన చేపట్టారు. పెన్ పహాడ్ మండలం పొట్లపాడు, గడ్డిపల్లి కుత్బుభిషాపురం పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామాలకు చెందిన రైతులు గడ్డిపల్లి లోని వెంకట సాయి సీడ్స్ సంస్థ నాణ్యతలేని విత్తనాలను సరఫరా చేసి మోసం చేశారంటూ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వెంకట సాయి ఏజెన్సీ ద్వారా విత్తనాలు కొనుగోలు చేశామని వాటిని నాటిన 20 రోజుల్లోనే అనారోగ్యంగా పెరిగాయని తల్లి వారు ఆవేదన వ్యక్తం చేశారు. 20 రోజుల్లో తల్లి కర్రలు పిల్ల కర్రలు ఈనటంతో తమ పంట పూర్తిగా నష్టపోయినట్లేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని సదరు సంస్థ యజమానులకు



తెలిపినప్పటికీ పట్టించుకోవడంలేదని, మంచి విత్తనాలని చెప్పి నాణ్యతలేని విత్తనాలను సరఫరా చేసి మోసం చేశారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. విత్తనాల విషయంపై సమస్త యజమానులతో మాట్లాడాలని ప్రయత్నం చేసినప్పటికీ లెక్కచేయకుండా సరైన సమాధానం చెప్పకుండా తప్పించుకుని తిరుగుతున్నారని ఆరోపించారు. ప్రస్తుతం సంస్థకు కూడా తాళాలు వేసి వెళ్లిపోయారని నష్టపోయిన తమని ఎవరు ఆదుకుంటారని వారు ప్రశ్నించారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు విచారణ జరిపి సదర్ సంస్థ పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు గజ్జి వెంకన్న, గడ్డిపల్లికి చెందిన రేగంటి అరవిందు, వెంకన్న, సైదులు తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు

## ఘనంగా బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలు

*తుర్కపల్లి ,జనవరి 30 ప్రబాత వార్త*



తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా మహిళా సాధిక ారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్స వాలను ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారిక కేంద్రం జిల్లా జెండర్ స్పెషలిస్ట్ నికిత, భార్గవి లు మాట్లాడుతూ బాలికలకు నెలసరి రుతుక్రమంలో వచ్చే సమస్యలు సంబంధించిన పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. అనంతరం సానిటరీ ప్యాట్స్ ను బాలికలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్, పిడి ధనలక్ష్మి,బాలికలు పాల్గొన్నారు

## బూరుగుపల్లి లో రోజు రోజుకి పెరుగుతున్న తప్పుల అర్హుల జాబితా అర్హులను

*రాజపేట, జనవరి 30 ప్రభాతవార్త*

రాజపేట మండలం బూరుగుపల్లి గ్రామాన్ని నాలుగు పథకాల పైలట్ గ్రామంగా ఎంపిక చేసి ఈనెల 26వ, తేదీన లబ్ధిదారుల ఎంపిక చేసి ధృవీకరణ పత్రాలు ఇవ్వగా రోజురోజుకు అధికారుల తప్పుల బాగోతం జాబితా పెరుగుతూనే వస్తుంది. అర్హులను పక్కకు పెట్టి అనర్హులను ఎంపిక చేసిన విషయం గ్రామంలో మండలంలో తీవ్ర చర్చకు దారితీసింది. దీంతో సదరు మొఖం చాటెయడం, తప్పును ఒప్పుకోవడం, సరి చేస్తానని నచ్చజెప్పడం, తమకు సంబంధం లేదంటూ బుకాయించడం ఇలాంటివి చేస్తూ కాలం వెళ్లబుస్తున్నారు. 120 నివాస గృహాలు ఉన్న చిన్న గ్రామపంచాయతీ అయిన బూరుగుపల్లిలో పెద్ద పెద్ద పొరపాట్లు చేసిన అధికారులు రేపు మండలంలోని మిగతా 22 గ్రామపంచాయతీ ల లబ్ధిదారుల పరిస్థితి ఆలోచిస్తే గందరగోళం అయోమయం ఇష్టారాజ్యం జరిగే అవకాశాలు ఉన్నాయి. బూరుగుపల్లి గ్రామంలో నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపిక లో ఎన్నో పొరపాట్లు జరిగాయని గ్రామస్తులు ఆధారాలతో చూపుతుండగా, అర్హత ఉన్నప్పటికీ తమను ఎంపిక చేయలేదంటూ మరికొందరు అధికారులపై అధికార పార్టీపై దుమ్మెత్తి పోస్తున్నారు. మహిళా రైతు కొత్తకొండ బాలమని తనకు ఒక ఎకరం 10 గుంటల భూమి ఉండగా రైతు రైతు భరోసా జాబితాలో ఎంపిక కాలేదని వ్యవసాయ శాఖ కార్యాలయానికి వెళ్తే సరైన సమాధానం ఇవ్వడంలేదని ఆమె ఆరోపించారు. అదేవిధంగా ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల ఎంపిక, ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కూడా అనేకల తప్పులు దొర్లాయని పూర్తి వివరాలతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైలెట్ గ్రామం బూరుగుపల్లి లో లబ్ధిదారుల ఎంపిక నాలుగు పథకాల అమలుపై జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, లబ్ధిదారులకు పథకాలు అమలు చేయాలని లేని పక్షంలో ఆందోళన చేపట్టనున్నట్లు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ హెచ్చరించారు.

## హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం బొక్క జైపాల్ రెడ్డి

*బీబీనగర్ జనవరి 30, ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రైతుబంధు మండల మాజీ అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ల పిలుపుమేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతోపాటు, 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులు పూర్తవుతున్న, హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నదని అన్నారు. హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాసులు, చింతల సుదర్శన్ రెడ్డి, నాయకులు గాదె నరేందర్ రెడ్డి, మల్ల గారి శ్రీనివాస్ గుప్త, గోలి సంతోష్ రెడ్డి, పిట్టల అశోక్ మంచాల నరహరి, కొలను దేవేందర్ రెడ్డి, గోరు కంటి బాలచందర్, ఆల్వ మోహన్ రెడ్డి, సంకూరి నాగరాజు, పంజాల రమేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, జక్కి నగేష్, ఎండి మిట్టు, వంశీ గౌడ్, దేవరకొండ శ్రీనివాస్, సున్నం అంజి తదితరులు పాల్గొన్నారు

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

*బీబీనగర్ జనవరి 30, ప్రభాతవార్త :*

మండలంలోని జమీల పేట, చిన్న రావులపల్లి గ్రామాల్లో మృతి చెందిన పలు కుటుంబాలను గురువారం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పరామర్శించారు. జమిలాపేట గ్రామంలోని మాజీ సర్పంచ్ పంపరి కిష్టయ్య, చిన్న రావులపల్లి గ్రామంలో బద్దం అంజిరెడ్డి, సోమారపు వెంకటమ్మ లు మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, మండల రైతుబంధు మాజీ అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాసులు, చింతల సుదర్శన్ రెడ్డి, నాయకులు గాదె నరేందర్ రెడ్డి, పిట్టల అశోక్, సింగిల్ విండో డైరెక్టర్ సంకురి నాగరాజు, కొలను దేవేందర్ రెడ్డి బద్దం శేఖర్ రెడ్డి జక్కి నగేష్, రమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలతో గాంధీ విగ్రహానికి వినతి

*భువనగిరి రూరల్ జనవరి 30 ప్రభాతవార్త*

:జాతిపిత, మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలతో కూడిన వినతి పత్రం సమర్పించారు.,ఆటో కార్మిలకు ఇస్తాన్న 12,000, వ్యవసాయ కూలీలకు ఇస్తానన్న 12,000,రైతు భరోసా,రైతు బీమా,ఇందిరమ్మ ఇండ్లు,మహిళలకు నెలకు 2500, లాంటి అనేక హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ.. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న మీడియా గొంతు నొక్కుతూ గొంతు చించుకొని మైకు ముంగట గప్పాలు కొట్టుడు, బూతులు తిట్టడం తప్పా, మీరు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, రాష్ట్ర రైతన్నలకు చేసిందేమీ లేదని రాష్ట్ర ప్రజలకు అర్థమైందని వచ్చే ఎన్నికల్లో కర్ర కాల్చి వాత పెడతారని ఉన్నారు. నవీన్, యాకూబ్,షరీఫ్,మోతే మనోహర్,భాషీర్,లక్ష్మణ్, నరసింహ,పల్లేపాటి కొండల్, సామల చంద్ర మోహన్,నాగారం నరేష్,మిర్యల శేషు,సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా మహాకుంభ సంప్రోక్షణ మహోత్సవాల ఏర్పాట్లు

**-ఎటువంటి లోటుపాట్లు లేకుండా**

**విజయవంతం చేసేందుకు ప్రణాళికలు**

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట



శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో ఫిబ్రవరి 23న జరిగే మహాకుంభ సంప్రోక్షణ ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఎస్.శ్రీధర్ అన్నారు. గురువారం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలిసి దర్శించుకున్నారు. ఈ తరుణంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లను గావించారు. అనంతరం ఫిబ్రవరి 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకు జరిగే మహాకుంభ సంప్రోక్షణ ఉత్సవాల ఏర్పాట్ల నిమిత్తం జిల్లా అధికారులు, దేవస్థాన ప్రధాన అర్చకులు, ఆలయ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ఫిబ్రవరి 23వ తేదీన జరిగే మహాకుంభ సంప్రోక్షణ కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన చేపట్టాల్సిన చర్యలు, విచ్చేయు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల ఏర్పాట్లకు, భక్తుల సదుపాయాలకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా శ్రీస్వామి వారి దివ్యవిమాన స్వర్ణగోపుర పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా, వైభవోపేతంగా నిర్వహించుటకు పలు సూచనలు జారీ చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని పుణ్యనదుల నుంచి పవిత్ర పుణ్యజలం సేకరించి మహాకుంభ సంప్రోక్షణ నిర్వహించుటకు సంకల్పించబడిందని, ఇందుకు దేవస్థాన అర్చక, వేదపండితులను పవిత్ర నదీ జలాల సేకరణకు పంపించే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలిసి ప్రారంభించారు. సమీక్షా సమావేశంలో దేవస్థాన అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, అదనపు డిప్యూటీ కమీషనర్ లక్ష్మీకాంతరావు, ఆర్డీవో కృష్ణారెడ్డి, ఏసీపీలు సైదులు, రమేష్, అగ్నిమాపక శాఖ అధికారులు, ఇంజనీరింగ్ శాఖ అధికారులు, పోలీసు ఇన్స్పెక్టర్లు, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్**

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గిరి నగర్ గిరిజన బాలికల వసతి గృహంలో బుధవారం విద్యార్థినీలు అస్వస్థతకు గురికాగా అట్టి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లకుండా, విద్యార్థులకు నాణ్యమైన వైద్యం అందించకుండా నిర్లక్ష్యం వహించిన గిరిజన బాలికల వసతి గృహ వార్డెన్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని గిరిజన బాలికల పాఠశాల వద్ద బుధవారం పాఠశాల వద్ద విరామ సమయంలో కొందరు విద్యార్థినిలు సమోసాలు కొనుగోలు చేసి తిని అస్వస్థతకు గురయ్యారు. కాగా వార్డెన్ విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుక వెళ్లకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియకుండా ప్రైవేట్ వైద్యశాలకు తీసుకువెళ్లి సరైన వైద్య సేవలు అందించక పోవడంతో విద్యార్థులు అస్వసతకు గురయ్యారు.విద్యార్థినిలకు సరైన వైద్యం అందకపోవడంతో వారి ఆరోగ్యం క్షీణించిందని దీనికి అంతటికి నిర్లక్ష్యం వహించి, బాధ్యురాలైన వసతి గృహ వార్డెన్ ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# పతి విద్యార్థి చదివి సమాజంలో గుర్తింపు పొందాలి

**-జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*





ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయంతో చదివి సమాజంలో మంచి గుర్తింపు పొందాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.గురువారం రోజు యాదగిరిగుట్ట మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు.సమయపాలన పాటించాలన్నారు. పాఠశాలలో ఉన్న మౌళిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. కూరగాయలను, వంట చేస్తున్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులను ఎలా చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు.పదవ తరగతి చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఉత్తమ ఫలితాలు వచ్చేలా సాధన చేయించే దిశగా ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలన్నారు. కిచెన్ షెడ్ లేకపోవడంతో, ఏఈ కి ఫోన్ చేసి కిచెన్ షెడ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు షీభా, జ్యోతి శంకరయ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన టిఆర్ఎస్ నాయకులు

*ఆత్మకూరు(ఎం) జనవరి 30 ప్రభాతవార్త:*



రేవంత్ రెడ్డి ప్రభుత్వం 420 రోజులు పూర్తి చేసుకున్నప్పటికి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజలను మోసం చేస్తూ మభ్య పెడుతున్నారని ఆస్ట్రేలియాలో బీఆర్ఎస్ ఆస్ట్రేలియా నాయకులు విభిన్న తరహాలో నిరసన వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆలేర్ మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ... బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేస్తూ గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు అయ్యినప్పటికి ఎన్నికలలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చ లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని మండిపడ్డారు.రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజల్ని మోసం చేసిందని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి,కోరే బిక్షపతి,గ నగాని మల్లేశం గౌడ్,దశరథ గౌడ్, ప్రతి కంఠం చంతన్ రాజు,శ్రీను, గర్దాసు లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పల్లెర్ల గ్రామంలో అడవిదున్న సంచారం

*ఆత్మకూరు(ఎం) జనవరి 30 ప్రభాతవార్త:*






మండలంలోని పల్లెర్ల గ్రామ శివారులో పెసర్ల బండ దగ్గర ఉన్న అరకు తోటలోకి అడవి దున్న సంచరిస్తుండగా ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. గురువారం గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మధ్యాహ్నం అక్కడే ఉన్న ఓ రైతుకు అడవి దున్న కనిపించడంతో వెంటనే గ్రామస్తులకు సమాచారం తెలుపడంతో హుటాహుటిన ప్రజలు అరకు తోట చుట్టూ చేరుకోవడంతో,ప్రజలను చూసిన అడవిదున్న అరకు తోటలో హల్చల్ హల్చలుగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. వెంటనే గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించడంతో వెంటనే సంఘటన స్థలానికి ఫారెస్ట్ అధికారులు చేరుకున్నారు.అక్కడికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు, జిల్లా ఫారెస్ట్ అధికారి పద్మజ మాట్లాడుతూ పల్లెర్ల, రాఘవాపురం, నర్సాపురం గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్ని అడవిదున్న సురక్షితమైన ప్రదేశానికి తీసుకెళ్తామని అన్నారు.రైతులు తమ వ్యవసాయ పొలాల దగ్గర విద్యుత్ షాక్ ఏర్పాట్లు చేయొద్దని ఒకవేళ ఎవరైనా చేస్తే వెంటనే తొలగించాలని తెలిపారు. భువనగిరి రేంజ్ అధికారి రమేష్ నాయక్ మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుండి కనుమరుగైన అడవి దున్న ఇప్పుడు కనిపించడం జరిగిందన్నారు.ప్రజలు జాగ్రత్తగా తమ వ్యవసాయ బావి దగ్గరకి చూసుకుంటూ వెళ్లాలని, గ్రామ ప్రజలు మాకు సహకరించగలరన్ని కోరారు. అధికారులు అడవి దున్న ను పట్టుకొని జూపార్కు పంపించడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు బిట్ అధికారి ఎస్ కిష్టయ్య ,ఎంపీవో లోకేశ్వర్ రెడ్డి,సెక్రటరీ నరేష్ చౌటుప్పల్ రేంజ్ అధికారి సతీష్ బాబు ఫారెస్ట్ అధికారులు,నజియా,కళ్యాణి,మీరాజ్,సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీబీనగర్ ఎయిమ్స్ లో... ఇరవై అంతస్తుల యూజీ బాలికల హాస్టల్ భవనం ప్రారంభం

*బీబీనగర్ జనవరి 30, ప్రభాతవార్త:*



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ కేంద్రంలోని ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఎయిమ్స్ ఆస్పత్రిలో ఇరవై అంతస్తుల యూజీ బాలికల వసతి గృహంను గురువారం ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ వికాస్ భాటియా ప్రారంభించారు. ఈ సందర్భంగా భవనంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల వసతి గృహంలో 496 మంది కి వసతి సామర్థం కలిగి ఉన్నదని తెలిపారు. ఎయిమ్స్ లో ఎంబిబిఎస్ విద్యార్థులు కొత్త హాస్టల్ సౌకర్యవంతమైన సౌకర్యాలను పొందబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ కమిటీ సభ్యులు, హెచ్ఐటిఈఎస్ బృందం పాల్గొన్నారు.

## 6 గ్యారంటీలు, 420 హామీలు ఏమయ్యాయి

రాజాపేట, జనవరి 30 ప్రభాతవార్త

ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఏమయ్యాయని డిఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ ప్రశ్నించారు. గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు గ ఆదేశావతారం 420 రోజులు 420 హామీలను అమలు చేయవలసిందిగా మహాత్మ గాంధీ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సటు తిరుమలేష్, మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, సర్పంచ్ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, తజలసాధనా సమితి మండల అధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రామిరెడ్డి, మాజీ



మార్కెట్ డైరెక్టర్ గుర్రం నరసింహులు, పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షులు బెడిదె వీరేశం, తాజా మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి, ఇప్ప సిద్దులు, కుమ్మరి పుల్లయ్య, అంకతి సుదర్శన్, బసంతపురం రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## రఘునాథపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రవణా నక్షత్రం ప్రత్యేక పూజలు

రాజాపేట, జనవరి 30 ప్రభాతవార్త

రాజపేట మండలం రఘునాథపురం గ్రామం లో వేంచేసియున్న కోరిన కోరికలు తీర్చే అతి మహిమాన్వితమైన, శ్రీదేవి,భూదేవి, సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం శ్రవణ నక్షత్రం పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు శ్రీ స్వామి వారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం సందర్భంగా శ్రీ స్వామి వారి మూలమూర్తికి పంచామృతాలతో సుగంధ ద్రవ్యాలతో పంచ సూక్తాలు, మన్య సూక్త పఠనాలతో, శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో ప్రత్యేక అభిషేకాలు ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి కమిటీ సభ్యుల భక్తుల ఆధ్వర్యంలో, ఆలయ అర్చకులు శ్రీ సౌమిత్రి రఘునాథ చార్యులు ఘనంగా నిర్వహించారు అనంతరం శ్రీ



స్వామి వారిని నూతన వస్త్రాలతో పూలమాలలతో శోభాయ మానంగా అలంకరించి అష్టోత్తర శతనామార్చనలు,సువర్ణ పుష్పార్చనలు, సహస్రనామార్చనలు,ప్రత్యేక పూజలు అత్యంత వైభవోపేతంగా ఘనంగా నిర్వహించారు, అనంతరం ఆలయ అర్చకులు శ్రీ రఘునాథాచార్యులు శ్రీ స్వామి వారికి నైవేద్యం నివేదనలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు విత రణ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి

తుంగతుర్తి,జనవరి 31. ప్రభాతవార్త



మండల పరిధిలోని తూర్పు గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పోలేపాక బిక్షం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎదవల్లి మాజీ సర్పంచ్ గాజుల వెంకటయ్య. నూతనకల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్. ఇరుగు కిరణ్ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## సోమయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

తిరుమలగిరి జనవరి 30 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామం క్రాస్ రోడ్ లో జోగు సోమయ్య గత వారం రోజుల క్రితం అనారోగ్య కారణాల వలన మరణించారు ఆ విషయం తెలుసుకొని, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు కుంభం సతీష్ గౌడ్ ఆకుటుంబాన్ని పరామర్శించి 5000వెల రూపాయలు 50కేజీల బియ్యం ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంకేపల్లి వెంకట్ రెడ్డి మొగిలి రవి ,మాజీ వర్డ్ మెంబర్ మొరిగలా వెంకన్న (రవ్వలడ్డు ) గడ్డం వెంకన్న గడ్డం గోపి గౌడ్ శీరీ. రజాక్ శీరీ యాకుబ్ పాషా జెరూపోతుల రమేష్ గౌడ్ ఆకుల రమేష్ గౌడ్ ఆకుల యాకన్నా గౌడ్ చిలకలా నర్సింహా గౌడివర్ల చిన్న గౌడ్ పొన్నం వెంకన్న సట్టు శంకర్ గారు శీరీ. పెంటూ యాకుబ్ పాషా విక్రమ్ కుటుంబం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

..నూతనకల్.. జనవరి 30 ప్రభాతవార్త.

.మండల పరిధిలోని పెదనెమిల గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు వేముల రాము తండ్రి వేముల శివయ్య గురువారం అనారోగ్యంతో మృతి చెందగా తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మందుల భాను కిరణ్ లు వేరువేరుగా శివయ్య మృతదేహంపై పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ శివయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,గ్రామ శాఖ అధ్యక్షులు మస్కొపురం వెంకన్న, నాయకులు సోమిరెడ్డి,పసుల యాదగిరి,ములకలపల్లి గణేష్, బొల్లెపల్లి సాయి,మూడు మోహన్ నాయక్,కిరణ్,గాజుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేట లో రేగు సిద్ధులు వ్యవసాయ క్షేత్రంలో విద్యార్థుల పరిశీలన

రాజాపేట జనవరి 30 ప్రభాతవార్తా

జాపేట మండల కేంద్రంలో గురువారం రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం కేంద్రం నుండి విద్యార్థినిలు రేగు సిద్దులు వ్యవసాయ క్షేత్రం వద్ద మందు పిచికారిని గ్రామీణ



వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం బృందం పరిశీలించారు. ఈ కార్యక్రమం లో కే.స్ఫూర్తి, టి.నిషిత, జి.స్రవంతి, నజరానా తదితర విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

తుర్కపల్లి, జనవరి 30 ప్రభాతవార్త తుర్కపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు విన్నపరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా కాంగ్రెస్ నేతలకు బుద్ధి ప్రసాదించాలని కోరుతూ మహాత్మా గాంధీకి వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు .ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, మండల సెక్రెటరీ జనరల్ పగర్ల పరమేష్ ,భూక్యా రవీందర్ నాయక్ ,బద్దు నాయక్, భాస్కర్ నాయక్, పుట్ట సాయి, ఎండి రెహమాన్, చింతపండు చంద్రమౌళి, గడ్డమీది యాదగిరి, వేముల లక్ష్మీ నరసయ్య, మాన్ సింగ్ నాయక్ పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

రాజాపేట, జనవరి 30 ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్ పిలుపునిచ్చారు. రాజపేట మండల కేంద్రం లో ఇటీవల నూతన మండల బిజెపి అధ్యక్షునిగా ఎన్నికయిన మేకల రమేష్ అధ్యక్షతన గురువారం మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్ గౌడ్, సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక బిజెపి కార్యకర్త పార్టీకి సైనికుల్లా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. రాజపేటకు మండలానికి సాగు జలాలు అందజేసి మండలంలో ఉన్న అన్ని చెరువులను నింపాలని డిమాండ్ చేశారు. ఎస్టి సెల్ నాయకులు శ్రీను నాయక్ జిల్లా బీజేవైఎం నాయకులు బూరుగు శేఖర్ రెడ్డి బీసీ బీసీ మోర్చా అధ్యక్షులు కాకల్ల నవీన్, రాజపేట టౌన్ అధ్యక్షులు సాధన బోయిన శంకర్, జిల్లా నాయకులు మండల నాయకులు భూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా పలువురు అధ్యక్షులు మేకల రమేష్ ను సత్కరించారు.

## పైలట్ విలేజ్ గా ఎంపిక చేసిన ప్రభుత్వ విప్ కు బూరుగుపల్లి గ్రామస్తుల సన్మానం

రాజపేట, జనవరి 30 ప్రభాతవార్త

రాజపేట మండలం బూరుగుపల్లి గ్రామం పైలెట్ గ్రామంగా ఎన్నిక చేసినందుకు గ్రామస్తులు గురువారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. గ్రామంలో వాటర్ ఫిల్టర్ లేనందున వినతి పత్రం



అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, నియోజకవర్గ యువజన సంఘ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంజ నరేష్, హెరిటేజ్ చైర్మన్ నారెడ్డి యాకుబ్ రెడ్డి, తాజా మాజీ ఉప సర్పంచ్ జూకంటి వెంకటేష్, సోషల్ మీడియా కన్వీనర్ ఇప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులను వదిలి, అనర్హులను లబ్ధిదారులుగా ఎంపిక

.రాజపేట, జనవరి 30 ప్రభాతవార్త

రాజపేట మండలం బూరుగుపల్లి గ్రామాన్ని నాలుగు పథకాల పైలెట్ గ్రామంగా ఎంపిక చేసి ఈనెల 26వ, తేదీన లబ్ధిదారుల ఎంపిక చేసి ధృవీకరణ పత్రాలు ఇవ్వగా రోజురోజుకు అధికారుల తప్పుల బాగోతం జాబితా పెరుగుతూనే వస్తుంది. అర్హులను పక్కకు పెట్టి అనర్హులను ఎంపిక చేసిన విషయం గ్రామంలో మండలంలో తీవ్ర చర్చకు దారితీసింది. దీంతో సదరు మొఖం చాటెయడం, తప్పును ఒప్పుకోవడం, సరి చేస్తానని నచ్చజెప్పడం, తమకు సంబంధం లేదంటూ బుకాయించడం ఇలాంటివి చేస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. 120 నివాస గృహాలు ఉన్న చిన్న గ్రామపంచాయతీ అయిన బూరుగుపల్లిలో పెద్ద పెద్ద పొరపాట్లు చేసిన అధికారులు రేపు మండలంలోని మిగతా 22 గ్రామపంచాయతీ ల లబ్ధిదారుల పరిస్థితి ఆలోచిస్తే గందరగోళం అయోమయం ఇష్టారాజ్యం జరిగే అవకాశాలు ఉన్నాయి. బూరుగుపల్లి గ్రామంలో నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపిక లో ఎన్నో పొరపాట్లు జరిగాయని గ్రామస్తులు ఆధారాలతో చూపుతుండగా, అర్హత ఉన్నప్పటికీ తమను ఎంపిక చేయలేదంటూ మరికొందరు అధికారులపై అధికార పార్టీపై దుమ్మెత్తి పోస్తున్నారు. మహిళా రైతు కొత్తకొండ బాలమని తనకు ఒక ఎకరం 10 గుంటల భూమి ఉండగా రైతు రైతు భరోసా జాబితాలో ఎంపిక కాలేదని వ్యవసాయ శాఖ కార్యాలయానికి వెళ్తే సరైన సమాధానం ఇవ్వడంలేదని ఆమె ఆరోపించారు. అదేవిధంగా ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల ఎంపిక, ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కూడా అనేకల తప్పులు దొర్లాయని పూర్తి వివరాలతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైలెట్ గ్రామం బూరుగుపల్లి లో లబ్ధిదారుల ఎంపిక నాలుగు పథకాల అమలుపై జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, లబ్ధిదారులకు పథకాలు అమలు చేయాలని లేని పక్షంలో ఆందోళన చేపట్టనున్నట్లు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ హెచ్చరించారు.

## దప్పులు అందజేసిన తాజా మాజీ ఉపసర్పంచ్ భూత్కూరి నరసింహారెడ్డి

రాజాపేట, జనవరి 30 ప్రభాతవార్త.

రాజాపేట మండలం కుర్రారం గ్రామంలో గురువారం మాజీ ఉప సర్పంచ్ భూత్కూరి నరసింహారెడ్డి ఎస్సీలకు (ఎమ్మార్పీఎస్ మాదిగ దండోరా) వారికి 31 దప్పులను పంపిణీ చేసారు .. ఈ సందర్భంగా నరసింహారెడ్డి ని ఎస్సీలు శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు ఎర్రగుంట ప్రభాకర్ మాదిగ, మేడి శీను, సునీల్,కాంగ్రెస్ నాయకులు పిఎసిఎస్ డైరెక్టర్ కత్తుల అంజిరెడ్డి, పెంటపర్తి సంతోష్ రెడ్డి, బూరుగు శ్రీనివాస్, బాల్ద చంద్రయ్య రాగుల రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎస్సీ కులస్తులు పాల్గొన్నారు.

## మోటకొండూర్ మండల తహసీల్దార్ గా నాగ దివ్య

మోటకొండూర్ జనవరి 30

తహసీల్దార్ గా విన్నకోట నాగదివ్య గురువారం పదవీబాధ్యతలు చేపట్టారు.ఇక్కడ పనిచేసిన బానోతు శాంతిలాల్ కలెక్టరేట్ సి సి ఎల్ ఎ బదిలీపై వెళ్ళారు.తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది శాంతిలాల్ కు వీడ్కోలు పలుకుతూ ,నూతన తహసీల్దార్ నాగ దివ్య లకు స్వాగత సన్మానాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ ప్రదీప్ కుమార్, సర్వేయర్ శివకుమార్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు